
సాక్షి 24|7

రంగారెడ్డి

సోమవారం 21-8-2017



జిల్లాలో ఖాళీగా ఉపాధ్యాయ పోస్టుల సంఖ్య తేలింది. ఇప్పటి వరకున్న ఖాళీలతో పాటు వచ్చే ఏడాది అక్టోబర్ నాటికి ఖాళీ అయ్యే పోస్టులను కలుపుతుండడం నిరుద్యోగులకు కలిసి వచ్చింది. సెప్టెంబర్‌లోగా ఈ పోస్టులను భర్తీ చేస్తామని సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అఫిడవిట్ వేయడం, సీఎం తాజాగా చేసిన ప్రకటన నేపథ్యంలో ఆశావహ అభ్యర్థులు నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారు.

నిధులకు గండి కొట్టారు!

- నాణ్యతాలోపంతో కందరాయి చెరువు పనులు
- రూ.లక్షలు వెచ్చించినా నెరవేరని లక్ష్యం
- చుక్కనీరూ నిలవని దయనీయ పరిస్థితి
- ఎడారిని తలపిస్తుండటంతో రైతుల ఆవేదన

వివరాలు 2లో ▶

ఫార్మాసిటీలో కీలక ఘట్టం

- సెప్టెంబరు 18న ప్రజాభిప్రాయ సేకరణ
- భూ బాధితులు హాజరు కావాలని పీసీబీ ప్రకటన
- కలెక్టర్ పర్యవేక్షణలో ప్రజా విచారణ
- మంత్రి కేటీఆర్ సైతం హాజరయ్యే అవకాశం

వివరాలు 2లో ▶

ప్రస్తుత ఉపాధ్యాయ ఖాళీలు 521

- 2018 అక్టోబర్ నాటికి మరో 189 పోస్టులు ఖాళీ
- మొత్తం ఖాళీల్లో ఎస్‌జీటీ పోస్టులే అధికం
- నోటిఫికేషన్ కోసం నిరుద్యోగుల ఎదురుచూపులు
- పోస్టుల భర్తీ కొత్త జిల్లానా.. పాత జిల్లా ప్రాతిపదికనా..?

710 టీచర్ పోస్టులు ఖాళీ

జిల్లాకు మంజూరైన టీచర్ పోస్టులు:	6,556
ప్రస్తుతం పనిచేస్తున్న టీచర్లు:	6,035
ప్రస్తుత ఖాళీలు:	521
2018 అక్టోబర్ నాటికి ఖాళీ అయ్యేవి:	189

సాక్షి, రంగారెడ్డి జిల్లా: ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రభుత్వం సమాయత్తం అవుతుండడంతో నిరుద్యోగుల్లో ఆశలు రేకెత్తుతున్నాయి. మరోపక్క జిల్లా వ్యాప్తంగా ఎన్ని పోస్టులు ఏయే క్యాడర్‌లో ఖాళీగా ఉన్నాయన్న ఆసక్తి కూడా సర్వత్రా నెలకొంది. అయితే ప్రస్తుతం ఆయా స్కూళ్లలో మొత్తం 521 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అధికారిక లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. వీటితోపాటు 2018లో ఖాళీ అయ్యే పోస్టులను కలిపి ఒకేసారి భర్తీ చేస్తామని సీఎం కేసీఆర్ పంద్రాగస్టు వేడుకల్లో ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వచ్చేఏడాది అక్టోబర్ నాటికి ఖాళీ అయ్యే ఉపాధ్యాయుల సంఖ్యను జిల్లా విద్యాశాఖ అధికారులు తాజాగా తేల్చారు. మొత్తం 189 ఖాళీలు ఏర్పడతాయని విద్యాశాఖ డైరెక్టరేట్‌కు నివేదించారు. ఈ ఖాళీలతోపాటు ప్రస్తుత 521 ఖాళీలను కలుపుకుంటే జిల్లావ్యాప్తంగా 710 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. సెప్టెంబర్‌లోగా పోస్టులను భర్తీ చేస్తామని సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అఫిడవిట్ వేయడం, సీఎం తాజాగా చేసిన ప్రకటన నేపథ్యంలో ఆశావహ అభ్యర్థులు నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారు.

ఏ ప్రాతిపదికన..?

జిల్లా వ్యాప్తంగా చాలా స్కూళ్లలో 20 కంటే తక్కువ మంది విద్యార్థులు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. కొన్ని స్కూళ్లలో పట్టుమని పది మంది కూడా లేరు. ఇటువంటి స్కూళ్లను రేషనలైజేషన్ ద్వారా సమీప బడుల్లో విలీనం చేస్తారా? చేయరా? అనే విషయంపై ప్రభుత్వం నుంచి స్పష్టత రావాల్సి ఉంది. అలాగే నియామకాలు పూర్వ జిల్లాల ప్రాతిపదికనా? లేక కొత్త జిల్లాలను పరిగణనలోకి తీసుకోవాలా అనేది తేలాల్సి ఉంది. ఈ రెండు అంశాలపై సర్కారు తర్జనభర్జన పడుతోంది. దీనికితోడు సర్వీస్ రూల్స్ రూపకల్పన జరగాల్సి ఉంది. త్వరలో ఈ విషయాలపై ప్రభుత్వం అధికారికంగా ప్రకటన చేస్తుందని సమాచారం. ఆ తర్వాతే పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువడుతుంది.

కొత్తగా 120 ఎస్‌జీటీ పోస్టులు?

వచ్చే ఏడాదిలో ఖాళీ అయ్యే పోస్టులను సీఎం భర్తీ చేస్తామనడంతో ముఖ్యంగా ఉపాధ్యాయ పోస్టుల పట్ల

మిగతా 6వ పేజీలో ▶

గ్రామీణ డాక్ సేవక్‌ల సమ్మెతో అందని డబ్బులు

ఆగిన ఆసరా!

- పింఛన్లకోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారులు
- ఇప్పటి వరకు పంపిణీ చేసింది కేవలం 4 శాతమే
- ఇంకా పంపిణీ చేయాల్సింది సుమారు రూ.17 కోట్లు

జిల్లాలో ఆసరా పింఛన్ల లబ్ధిదారులు

పింఛన్ కేటగిరి	లబ్ధిదారులు
వృద్ధాప్యం	61,518
వితంతువు	73,883
వికలాంగులు	26,722
చేనేత కార్మికులు	711
గీత కార్మికులు	1,905
బీడీ కార్మికులు	17
ఒంటరి మహిళలు	5,368
మొత్తం లబ్ధిదారులు	1,70,124

తపాలా సిబ్బంది చేస్తున్న సమ్మె ప్రభావం ఆసరా పెన్షన్లపై పడింది.జిల్లా వ్యాప్తంగా పోస్టాఫీసుల ద్వారా పంపిణీ చేసే పెన్షన్లు ఆగిపోయాయి. ప్రభుత్వం డబ్బులు విడుదల చేసినా లబ్ధిదారులకు మాత్రం ఇప్పట్లో అందేట్లు కనిపించడంలేదు. నెలాఖరులోనైనా అందుతాయేమోనని లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. కానీ గ్రామీణ డాక్ సేవక్‌లు సమ్మె విరమిస్తేగానీ వారికి డబ్బులు అందే పరిస్థితి కనిపించడం లేదు. – మొయినాబాద్(చేవెళ్ల)

6 లో ▶

పోస్టాఫీసుల ద్వారా

- పింఛన్ పొందేవారు: 1,22,898
- లబ్ధిదారులకు అందించే మొత్తం: రూ. 14.39 కోట్లు
- పోస్టాఫీసుల ద్వారా ఈ నెలలో పింఛన్ పొందింది: 5,157
- అందించిన మొత్తం: రూ. 60 లక్షలు

బ్యాంకుల ద్వారా

- పింఛన్ పొందేవారు: 47,226
- లబ్ధిదారులకు అందించే మొత్తం రూ. 5.16 కోట్లు
- బ్యాంకుల ద్వారా ఈ నెలలో పింఛన్ పొందింది: 18,831
- అందించిన మొత్తం: రూ. 2.05 కోట్లు



మొయినాబాద్ మండలం పెద్దమంగళారంలో పింఛన్‌కోసం ఎదురు చూస్తున్న వృద్ధులు



ఇబ్రహీంపట్నం మండలం కొంగరకలాన్‌లో బోనాల ప్రదర్శన

బోనం.. వైభవం

- తలకొండపల్లి మండలం వెల్జాలలో మంత్రి లక్ష్మారెడ్డి
- కొంగరకలాన్‌లో శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్ పూజలు

- వివరాలు 20లో ▶

మినీ FOCUS

నర్సింగ్‌పై నజరేదీ!

తెలంగాణలోని నాలుగు ప్రభుత్వ బీఎస్సీ నర్సింగ్ కళాశాలలు నైరాశ్యంలో ఉన్నాయి. ఇప్పటివరకు ఈ కళాశా లల్లో రెగ్యులర్ సిబ్బందిని నియమించలేదు. వరంగల్ కళాశాల ప్రిన్సిపల్ మినహా అన్ని కళా శాలల్లో ఇన్‌చార్జీలు, డిప్యూటేషన్‌లపైనే ఉన్నారు.

వివరాలు 13లో

నిధులకు గండి కొట్టారు!

- నాణ్యతాలోపంతో కండరాయి చెరువు పనులు
- రూ.లక్షలు వెచ్చించినా నెరవేరని లక్ష్యం
- చుక్కనీరూ నిలవని దయనీయ పరిస్థితి
- ఎడారిని తలపిస్తుండటంతో రైతుల ఆవేదన



ఎండిపోయిన కండరాయి చెరువు (ఫైల్)

మంచాల: లక్షల రూపాయలు వెచ్చించి చేసిన పనుల్లో నాణ్యత లోపించడంతో లక్ష్యం నెరవేరకుండాపోయింది. ఎంతటి కరువులోనైనా అన్నదాతలను ఆదుకునే ఆ చెరువు ప్రస్తుతం ఎడారిని తలపిస్తోంది. కనీసం మూగజీవాలకు దాహార్తి తీర్చలేని దుస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. మండలంలోనే అతి పెద్దదైన కండరాయి చెరువు కళతప్పి నేడు వెలవెలాబోతోంది. చెరువులోకి నీరు చేరితే దీని కింద సుమారు 1200 ఎకరాల వరకు పంటలు సాగయ్యేవి. చుట్టుపక్కల ప్రాంతాల్లో భూగర్భ జలాలు భారీగా పెరిగేవి. పచ్చని పంటలతో ఈ ప్రాంతమంతా కళకళలాడేది. ప్రస్తుతం ఈ పరిస్థితి లేకుండాపోయింది.

అభివృద్ధి పేరుతో అంతా దగా..

చెరువును మరింత అభివృద్ధి చేస్తామంటూ పనులు చేపట్టి.. వాటిని నాసిరకంగా చేసి దీని అస్తిత్వాన్నే దెబ్బతీశారు. చెరువు కట్ట లీకేజీలను పూడ్చేందుకు 2007లో ప్రభుత్వం రూ.9 లక్షలు మంజూరు చేసింది. వీటితో సిమెంట్, కంకరతో కాంక్రీట్ పనులు చేశారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదు. ఉన్న లీకేజీలు కాస్త మరింత పెద్దగా అయ్యాయి. దీంతో ఆశించిన ప్రయోజనం నెరవేరకుండాపోయింది. అప్పటినుంచి చెరువులోకి వచ్చిన వరదనీరు వృథాగా పోతోంది.



నాసిరకంగా చేసిన చెరువు పూడికతీత పనులు

తాజాగా..

మిషన్ భగీరథ కింద కండరాయి చెరువు పునరుద్ధరణ పనులకు సర్కారు రూ.40 లక్షలు మంజూరు చేసింది. ఈ ఏడాది మే 29న పనులు ప్రారంభమయ్యాయి. చెరువు కట్ట వెంట 9 మీటర్ల వెడల్పు, 3 మీటర్ల లోతుతో 80 మీటర్లు పొడవు తీయాలి. నాణ్యమైన బంక మట్టిని గోతుల్లో పోయాలి. బంకమట్టి రోలర్‌తో తొక్కించుకుంటూ పోయాలి. కానీ ఇవేవీ పాటించ లేదు. చెరువులోని ఇసుకనే తీసి కుప్పలుగా పోశారు. వారం వ్యవధిలోనే పనులు మమ అనిపించారు. పనుల్లో నాణ్యత లేమిపై ఉన్నతాధికారులతో విచారణ జరిపించాలని స్థానికులు డిమాండ్ చేసినా ఫలితం లేకుండాపోయింది. అభివృద్ధి మాటేమో గానీ కండరాయి చెరువును ఎడారిగా మార్చారంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

చెరువు ఉనికినే దెబ్బ తీశారు..



పురాతన కండరాయి చెరువు అభివృద్ధి పేరుతో దీని ఉనికిని దెబ్బతీశారు. నిధులు మింగి పనులు సక్రమంగా చేయలేదు. చుక్క నీరు నిల్వ లేకుండా చేశారు.

– కస్నా నాయక్, మాజీ సర్పంచ్, బోడకొండ

ఎడారిగా మార్చారు..



వర్షాకాలంలో ఈ చెరువు నీటిలో కళకళలాడేది. ఎల్లమ్మ తండా, బోడకొండ, కొర్రం తండాల రైతులకు ఎంతో ఉపయోగపడేది. ప్రస్తుతం ఎడారిగా మార్చారు.

– కొర్ర పాండు, రైతు, బోడకొండ

అధికారుల వైఫల్యమే..



చెరువు పనుల్లో నాణ్యతా లోపం వెనక అధికారుల వైఫల్యం ఉంది. అధికారులు, కాంట్రాక్టులు కుమ్మక్కై నాసిరకం పనులు చేశారు. లక్షల రూపాయలు దుర్వినియోగం చేశారు.

– వనపర్తి భద్రీనాథ్, ఉప సర్పంచ్, బోడకొండ



షాబాద్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

భక్తిశ్రద్ధలతో శ్రావణ పూజలు

షాబాద్(చేవెళ్ల): శ్రావణ మాసం చివరి ఆదివారాన్ని పురస్కరించుకుని వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ.. ఆధ్మాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని పేర్కొన్నారు.

ఉచిత వైద్య సేవలు అభినందనీయం

బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆచారి



మందులు అందజేస్తున్న నాయకులు

కడ్తాల్(కల్వకుర్తి): దాతలు ఆర్థిక చేయూతతో పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలందించడం అభినందనీయమని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.ఆచారి పేర్కొన్నారు. ఆదివారం కడ్తాల్ బాలుర ఉన్నత పాఠశాలలో బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు డాక్టర్ అలంపల్లి రమేశ్ అయ్యగార్ సహకారంతో, ఎల్బీనగర్‌లోని మెడిసిస్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆచారి మాట్లాడారు. సేవాగుణంతో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. శిబిరంలో 501 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ రమేశ్ అయ్యగార్, జెడ్పీటీసీ సభ్యుడు హరిప్రసాద్, సర్పంచ్ వేణుగోపాల్, బీజేపీ దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తల హెచ్చరిక



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ఎన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం: టాటా ఏరోస్పేస్‌లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పలువురు డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో ఆదివారం టాటా ఏరోస్పేస్ సంస్థలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ఎన్.రెడ్డి, కోశాధికారి జగదీష్, సహాయ కార్యదర్శి బ్రహ్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సీహెచ్.జంగయ్య, అంజయ్య, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బి.సామేల్‌లు మాట్లాడారు. 2007లో ఆదిభట్లలో ఏర్పాటు చేసిన టాటా ఏరోస్పేస్ సంస్థలో లాకిడ్ మార్టిన్, టాటా బోయింగ్ విభాగాల్లో 650మంది పర్మనెంట్ ఉద్యోగాలు చేస్తున్నారని, ప్రొహిబిషన్, అప్రెంటిస్ పేరుతో సుమారు వెయ్యి మంది టెక్నికల్, నాన్ టెక్నికల్ విభాగాల్లో రోజుకు 11 గంటలు పనిచేస్తున్నట్లు తెలిపారు. వీరు చేస్తున్న అదనపు పనికి వేతనం అదనంగా ఇవ్వాలని, శని, ఆదివారాల్లో చేసే పనికి డబుల్ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులపై తప్పుడు కేసులు పెట్టి వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కార్మికుల సమస్యలపై వివిధ ప్రజాసంఘాలతో కలిసి ప్రత్యక్ష పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రకాష్ కారత్, బుగ్గరాములు, బీసీ సబ్‌ప్లాన్ నాయకుడు వెంకటేష్, కార్మికులు శివ, రాజ్‌కుమార్, అనిల్, చైతూ పాల్గొన్నారు.

అన్నదాతల సమస్యలపై కదం తొక్కుతాం

కిసాన్ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి సుగుణాకర్‌రావు



వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న బీజేపీ, కిసాన్ మోర్చా నాయకులు

ఇబ్రహీంపట్నం:

రైతాంగ సమస్యల పరిష్కారానికి పోరాడతామని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి సుగుణాకర్‌రావు అన్నారు. కూరగాయల రైతు పంచాయతీ నినాదంతో తుర్కగూడలో ఈ నెల 28న నిర్వహించే బహిరంగ సభ వాల్ పోస్టర్‌ను ఆదివారం ఇబ్రహీంపట్నంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో కూరగాయల రైతులకు పండించిన పంట నిల్వచేసుకునేందుకు కోల్డ్ స్టోరేజీలు లేవని, కనీస మద్దతు ధర లభించక వారు నష్టపోతున్నారని తెలిపారు. రాజకీయ నేతలు రైతులను ఓటు బ్యాంకుగా చూస్తున్నారే తప్ప వారి సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రైతు పంచాయతీ అనే కొత్త ఒరవడితో కిసాన్ మోర్చా అన్నదాతల సమస్యలపై కదం తొక్కుతుందన్నారు. గత పాలకుల వైఫల్యాలు, ప్రస్తుత టీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడంలేదన్నారు.

రైతులతో గ్రూప్‌లను ఏర్పాటు చేసి..వారికి మార్కెట్ సౌకర్యం కల్పించి, పండించిన పంట ఎక్కడికైనా ఎగుమతి చేసుకునే విధంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పి. ప్రతాప్‌రెడ్డి, పోరెడ్డి నర్సింహారెడ్డి, నల్లబోలు బోజిరెడ్డి, ముత్యాల భాస్కర్, నాయిని సత్యనారాయణ, లచ్చిరెడ్డి, పాపయ్యగౌడ్, అంజయ్యయాదవ్, సుదర్శన్‌రెడ్డి, బోసుపల్లి ప్రతాప్, దొండ రమణారెడ్డి, జక్క రవీందర్‌రెడ్డి, రాంరెడ్డి, బాషయ్య పాల్గొన్నారు.

ఫార్మాసిటీలో కీలక ఘట్టం

- సెప్టెంబరు 18న ప్రజాభిప్రాయ సేకరణ
- భూ బాధితులు హాజరు కావాలని పీసీబీ ప్రకటన
- జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో ప్రజా విచారణ
- మంత్రి కేటీఆర్ సైతం హాజరయ్యే అవకాశం



నక్కర్తమేడిపల్లి గ్రామం

యాచారం(ఇబ్రహీంపట్నం): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఫార్మాసిటీ ఏర్పాటు మరో కీలక ఘట్టానికి చేరుకుంది. ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవడానికి కాలుష్య నియంత్రణ బోర్డు సెప్టెంబర్ 18న నక్కర్తమేడిపల్లిలో ఉదయం 11 గంటలకు సమావేశం ఏర్పాటు చేయనుంది. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ జరగనుంది. ఈ మేరకు కాలుష్య నియంత్రణ బోర్డు (పీసీబీ)ఓ ప్రకటన విడుదల చేసింది. రూ.5,175.76 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఫార్మాసిటీ కోసం... యాచారం, కడ్తాల్, కందుకూరు మండలాల్లోని 20 వేల ఎకరాల భూసేకరణకు ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి విడతగా అప్పగింతకు కావాల్సిన భూమిని సేకరించిన అధికార యంత్రాంగం ఇక ప్రముఖ సంస్థలకు భూముల అప్పగింతకు రెడీ అయింది. ఈ నేపథ్యంలో భూముల అప్పగింతకు ముందు ఫార్మాసిటీ ఏర్పాటుపై ప్రజల అభిప్రాయాలేంటి, వారు ఏమంటున్నారు, జీవనోపాధిపై పడే ప్రభావం, రైతులు, కూలీలకు కలిగే కష్టాలు, పర్యావరణానికి ఇబ్బందులు వస్తాయా, ఫార్మాసిటీ ఏర్పడితే స్థానికంగా ఒనగూరే ప్రయోజనాలు, యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు తదితర అంశాలపై ప్రజా విచారణ చేయనుంది. ప్రజాభిప్రాయ సేకరణకు ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సైతం హాజరయ్యే అవకాశాలున్నట్లు సమాచారం.

కాపాడండయ్యా

- చావుబతుకులతో పోరాడుతున్న శ్రీనివాస్
- ఆర్థిక స్థోమత లేక ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు

ఆమనగల్లు:


గతంలో శ్రీనివాస్


శ్రీనివాస్

పట్టణంలోని శాంతినగర్ కాలనీకి చెందిన తల్లోజు శ్రీనివాస్(45) అనే వ్యక్తి తనను బ్రతికించాలని వేడుకుంటున్నాడు. మెదడులో రక్తం గడ్డ కట్టడంతో ఉస్మానియా ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకుని ఇంటికి వచ్చిన శ్రీనివాస్ తదనంతరం చికిత్స పొందడానికి స్థోమత లేక చావు బ్రతుకులతో పోరాడుతున్నాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని శాంతినగర్ కాలనీకి చెందిన తల్లోజు శ్రీనివాస్ గతంలో ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసేవారు. శ్రీనివాస్‌కు భార్య రమణమ్మ, కూతురు ప్రసాంజలి ఉన్నారు. తరచుగా ఫిట్స్ రావడంతో ప్రతి రోజు మందులు వాడే శ్రీనివాస్ నాలుగేళ్ల క్రితం ఉపాధ్యాయునిగా పనిచేయడం మానేశాడు. దీనితో భార్య రమణమ్మ కుట్టు మిషన్ ద్వారా సంపాదించి ఇళ్లు నడుపుతుంది. ఈ నేపథ్యంలో నాలుగు నెలల క్రితం అకస్మాత్తుగా మాటలు ఆగిపోవడంతో శ్రీనివాస్‌ను చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌లోని సాయికృష్ణ ఆసుపత్రికి తీసుకువెళ్ళారు. మెదడులో రక్తం గడ్డకట్టిందని ఆపరేషన్‌కు రూ.4 లక్షలు ఖర్చు అవుతాయని చెప్పారు. దీనితో ఆపరేషన్ చేయించుకునే స్థోమత లేక సాయికృష్ణ ఆసుపత్రి నుంచి ఉస్మానియా ఆసుపత్రికి శ్రీనివాస్‌ను తీసుకెళ్లారు. ఆసుపత్రిలో దాదాపు నెల రోజులున్న శ్రీనివాస్‌కు ఆపరేషన్ చేశారు. ఆ తరువాత నెల తరువాత శ్రీనివాస్‌ను ఆసుపత్రికి తీసుకు రావాలని ఉస్మానియా వైద్యులు సూచించారు. గత నెలలో శ్రీనివాస్‌ను ఇంటికి తీసుకువచ్చిన కుటుంబ సభ్యులు ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రికి వెళ్ళలేక పోయారు. ఇచ్చిన మందులు కూడా అయిపోవడంతో శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితి క్షీణించింది. ప్రస్తుతం శ్రీనివాస్ చావుబతుకులతో పోరాడుతున్నాడు. తన భర్త ఆరోగ్య పరిస్థితి చూసి దాతలు సాయం అందించాలని భార్య రమణమ్మ వేడుకుంటుంది.


శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు సాయం అందిస్తున్న రాము

ఆర్థిక సాయం...

ఆరోగ్యం క్షీణించి మంచానికే పరిమితమైన శ్రీనివాస్ కుటుంబానికి పట్టణానికి చెందిన జేఏసీ నాయకులు పాపిశెట్టి రాము ఆదివారం రూ.5 వేలు ఆర్థికసాయం అందించారు.

పేకాట స్థావరంపై ఎస్‌ఓటీ పోలీసుల దాడి

ఐదుగురి వ్యక్తుల అరెస్ట్

మొయినాబాద్: పేకాట స్థావరంపై ఎస్‌ఓటీ పోలీసులు దాడి చేసి ఐదుగురు పేకటరాయుళ్లను అరెస్ట్ చేశారు. ఈ సంఘటన ఆదివారం సాయంత్రం నాగిరెడ్డిగూడలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అజీజ్‌నగర్‌కు చెందిన ముంజగళ్ల అశోక్, నాగిరెడ్డిగూడకు చెందిన సి.యాదగిరి, కె.మల్లేష్, జీనుకుంట నవీన్, ఇందిరిపాటి ప్రేమ్‌కుమార్‌లు ఆదివారం సాయంత్రం నాగిరెడ్డిగూడ సమీపంలో వ్యవసాయ పొలాల వద్ద పేకాట ఆడుతున్నారు. శంషాబాద్ జోన్ ఎస్‌ఓటీ పోలీసులకు సమాచారం అందడంతో దాడి చేసి పేకాటరాయుళ్లను పట్టుకున్నారు. వారి వద్ద ఉన్న రూ.5,500 నగదు, 5 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకుని మొయినాబాద్ పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


నాగిరెడ్డిగూడలో పేకాటరాయుళ్లను పట్టుకున్న ఎస్‌ఓటీ పోలీసులు

మర్కటాలతో తంటాలు


రాచులూరులో ఇళ్లపై గుంపులుగా తిరుగుతున్న కోతులు


చీమలవానికుంటలో ...

ఇబ్బంది పడుతున్న రాచులూరు చీమలవానికుంట ప్రజలు

కందుకూరు: ఆ గ్రామాల్లో కోతులు విచ్చలవిడిగా తిరుగుతూ గ్రామస్తుల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. తలుపు తీసి ఉంచితే ఇంట్లోని తినుబండారాలు, వస్తువులు పట్టుకుని పోతున్నాయి. పొలాల్లోని పంటలను పాడు చేస్తున్నాయి. చిన్నారులపై దాడికి యత్నిస్తుండటంతో హడలిపోతున్నారు. ఇది మండల పరిధిలోని రాచులూరు, చీమలవానికుంట గ్రామాల్లోని దుస్థితి.

తప్పని తిప్పలు...

ఆ రెండు గ్రామాల్లో మూడు నెలలుగా కోతులు తిష్టవేశాయి. ప్రారంభంలో నాలుగైదు కన్పించిన కోతుల సంఖ్య క్రమేణా పెరిగిపోయాయని గ్రామస్తులు వాపోతున్నారు. అవి విచ్చలవిడిగా తిరుగుతూ అవస్థలకు గురిచేస్తున్నాయంటున్నారు. తలుపులు తీసి ఉంచితే చాలు ఇళ్లల్లోకి చొరవబడుతున్నాయి. ఇంట్లో ఏవైనా తినే వస్తువులు ఉంటే పట్టుకుపోతున్నాయి. గోడ మీద కూర్చొని రోడ్ల పై వెళ్లే వారి వెంట పడుతూ ఇబ్బంది పెడుతున్నాయి. వాటిని తరమాలని చూస్తే మీద పడి కరవడానికి యత్నిస్తుండటంతో గ్రామస్తులు హడలిపోతున్నారు. మరోపక్క మొక్కజొన్న తదితర పంటలు ధ్వంసం చేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాటిని అరికట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చర్యలు చేపడుతున్నాం...



కోతులు గ్రామంలోని శిథిలమైన పాత ఇళ్లనే స్థావరంగా చేసుకున్నాయి. అలాంటి ఇళ్లను గ్రామస్తుల సహకారంతో కూల్చేస్తున్నాం. కోతులను అరికట్టేలా చర్యలు తీసుకుటున్నాం. గత నెలలో అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ఇంకా సమస్య తీవ్రత తగ్గకపోతే మరోసారి అధికారులతో మాట్లాడిసమస్య పరిష్కరిస్తాం.

– జయమ్మగౌడ్, సర్పంచ్, రాచులూరు

ఇబ్బంది పెడుతున్నాయి...



గ్రామంలో కోతులు పెద్ద సంఖ్యలో తిరుగుతూ ఇబ్బంది పెడుతున్నాయి. తలుపులు తీసి ఉంటే చాలు ఇళ్లల్లోకి చొరబడుతున్నాయి. ఆరు బయట ఏం పెట్టినా ఉంచడంలేదు. చిన్న పిల్లలు బయటికి వెళ్లాలంటే భయపడిపోతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

– నర్సింహ, చీమలవానికుంట.

వేర్వేరు చోట్ల ముగ్గురు అదృశ్యం

శంషాబాద్ రూరల్: మండలంలోని నర్కూడలో ఇద్దరు అదృశ్యమైన సంఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ అహ్మద్‌పాషా తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఎం.అంబికా భవాని(21) ఇటీవలే డిగ్రీ పూర్తి చేసింది. పీజీ కౌన్సిలింగ్ కోసం వెళ్తున్నట్లు ఇంట్లో చెప్పి ఈ నెల 19న బయటకు వెళ్లింది. రాత్రి వరకు తిరిగి రాలేదు. ఆమె రాసిన ఓ లెటర్ ఇంట్లో దొరికింది. నరేష్ అనే అబ్బాయిని ప్రేమించాను.. అతనితో వెళ్తున్నట్లు ఉత్తరంలో రాసింది. దీంతో తల్లిదండ్రులు ఆదివారం శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మరో ఘటనలో....

నర్కూడకు చెందిన పి.నరేష్‌గౌడ్ ఈ నెల 19న ఉద్యోగం కోసం వెళ్తున్నట్లు చెప్పి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేపట్టారు.

శేరిగూడలో గృహిణి...

శంకర్‌పల్లి: యువతి అదృశ్యం అయిన సంఘటన కొండకల్ అనుబంద గ్రామం శేరిగూడలో చోటు చేసుకుంది. శంకర్‌పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొండకల్ అనుబంధ గ్రామం శేరిగూడకు చెందిన హరిత(19) ఆదివారం తెల్లవారుజామున బహిర్భూమికి వెళుతున్నానని ఇంట్లో భర్త శివశంకర్‌కు చెప్పి బయటకు వెళ్లింది. మధ్యాహ్నం వరకు ఇంటికి రాకపోవడంతో చుట్టు పక్కల బంధువుల దగ్గర ఎక్కడ వెతికిన కనిపించలేదు.దీంతో వివాహిత తండ్రి నర్సింలు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

వైన్స్‌లో యువకుడి మృతి

అత్తాపూర్: మద్యంసేవించడానికి వైన్స్‌కు వచ్చిన ఓ యువకుడు మృతిచెందిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం... డివిజన్ పరిధిలో బుద్వేల్ ప్రాంతానికి చెందిన నర్సింహగౌడ్ కుమారుడు సత్యంగౌడ్(25) అత్తాపూర్ ఆర్టీఏ కార్యలయంలో పార్కింగ్‌లో పనిచేస్తుంటాడు. కాగా ఆదివారం సాయంత్రం 5గంటల సమయంలో సత్యంగౌడ్ మరొకరితో కలిసి ఉప్పర్‌పల్లిలోని అమరావతి వైన్స్‌కు మద్యం తాగేందుకు వచ్చాడు. ఇద్దరు కలిసి మద్యంతాగుతుండగా సత్యం ఒక్కసారిగా కింద పడిపోయాడు. గమనించిన అక్కడి వారు లేపేందుకు ప్రయత్నించగా ఉలుకుపలుకు లేకపోవడంతో అనుమానం వచ్చి శ్వాసచూడగా అప్పటికే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు ఘటనస్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. పర్మిట్‌రూంలోని సీసీ కెమరా పుటేజ్‌ను తనిఖీ చేసిన పోలీసులు మృతదేహనికి పంచనామ నిర్వహించారు. అనంతరం పోస్టుమార్టం కోసం ఉస్మానియాకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


మృతిచెందిన సత్యంగౌడ్

Education

■ Medical courses for SSC or INTER Pass/Fail join job guaranteed and recongnized by telangana governament: DMLT, Nursing, Optometry, Physiotheraphy, Operation theatre, Rediography Tech and SSC/ INTER One sitting, Degree (BA, B.Com General/Computers, BBA, B.Sc), VGR College. Ph: 9000191555, 64628555, 8712312337 [H-785089]

SPOKEN ENGLISH

■ English Fluency Trining & Job Interview Training 100% Assurance @ Vega's. Ph: 9248481331. Just 2900/- only. Dilsukhnagar & Nallakunta. [H-691022]

Real Estate

■ హైదరాబాద్-వరంగల్ హైవేను ఆనుకొని యున్న 5 ఎకరముల ప్లాటు అలేరుకు సమీపం లో కలదు. వివరములకు 9908336610 ఫోన్ నెంబరు సంప్రదించండి. [W-596572]

■ Plots, Flats, Independent Houses, Commercial Lands, Agriculture lands sale & purchase Contact: 7095574028/ 9059430595 [H-693862]

BUILDING CONSTRUCTION

■ HMDA/ GHMC/ DTCP... Building Plans & Designs, Layout Permis sions, online Submissions/ Approvals, LRS Shortfalls. 9030745554. [H-691353]

COMMERCIAL

■ 2000 Sft. New Commercial Ground Floor @ LB Nagar, Opp. Kamineni Hospitals. Contact: 7036441111. Suitable for MNC's & Banks. [H-691026]

FLAT FOR SALE

■ SFT 2,800/లకే ఇంటర్నేషనల్ Airport (VJA) IT Park వద్ద కీసరపల్లిలో RO వాటర్, సోలార్ వాటర్, వాటర్ సాఫ్ట్‌నర్స్, జిమ్, పార్కింగ్ టైల్స్‌తో 2 & 3 BHK అపార్ట్‌మెంట్లు గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. ✆ 94401 20033, 73372 43565 [B-1106]

■ Last Few Flats for Sale. Premium High rise Housing Project Opp Noma Function hall Mallapur Gated Comm. with Swimming pool & Club house 370 Flats 3 Acre. 9502299799. [H-693489]

■ Hasmatpet, Near Military Dairy Farm Road 2/3 BHK well Designed Flats. Quality Construction, Marble Floor Ready to Occupy Call: 9701087656. [H-693490]

HOUSE FOR SALE

■ Indp. Duplex హౌస్ HMDA Lay out 25L to 50L. 5 KM from ఆదిబట్ల, IT కంపెనీస్, Nr. ORR, లోన్స్ B.భీమ్ రెడ్డి. 9700974808, 8885060742 [H-691020]

■ గండి మైసమ్మ దగ్గర గాగిల్లాపూర్‌లో గేటెడ్ కమ్యూనిటీ నందు ఇండ్లను ఆనుకొని అన్ని డెవలప్‌మెంట్స్‌తో 150 చ॥గజాల ఫ్లాట్స్ & 2 BHK Indp. 70%. బ్యాంక్ లోన్స్. 9494100200. [HA-1696]

■ Shamirpet 2 BHK House for Sale Prajay Water. Front Rate: 18 lakhs, Plot Area 140 Sq.Yds, Builtup Area- 835, Sft. Site Visit Ph: 8897738975, 9505666778. [H-693348]

■ Indp. 2 BHK 19,90,000/- Nr. Hayath nagar Gated Comm. with all Developments Loans. HMDA LRS R.Laxma Reddy. 9290009902, 9441091936, 8019622225. [H-691027]

LAND FOR SALE

■ ఉచితం. వినాయక చవితి సందర్భంగా AVM వెంచర్స్ వారి సువర్ణావకాశం. Hyd. లో న్యూ ఫార్మాసిటికి దగ్గరలో 1 ఎకరం కేవలం 10 లక్షలు. ఇది తీసుకున్న వారికి 200 గ॥ ప్లాటు సైదరాబాద్ లిమిట్స్‌లో ఉచితంగా ఇవ్వబడును. 9493166709, 8897495566. [HA-2076]

PLOT FOR SALE

■ యాదాద్రి టెంపుల్‌కి 1 KM లో DTCP అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీలో విత్ ఆల్ డెవలప్‌మెంట్స్ ప్లాట్లు కలవు. లాంచింగ్ ఆఫర్ 10గ్రా॥ గోల్డ్ ఫ్రీ. ఫోన్:9951662211. [H-693928]

■ ఇల్లు కట్టుకోవడానికి 60 గ॥ 57 వేలకే. 5 వేలకే బుకింగ్ & 4000×13 నె॥. Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్, Nr. సువర్ణభూమి. ఫోన్: 9346887779. [HA-5826]

■ 99,000/-లకే 100 చ॥గ॥ల ఇంటి స్థలం శంషాబాద్‌కు అతి దగ్గరలో రంగారెడ్డి జిల్లా నందు డైరెక్ట్ కంపెనీ ఆఫర్. స్పాట్ రిజి॥ ఫ్రీ. సైట్ విజిట్. సంప్ర: 9949695027. [HA-6894]

■ 150 గ॥ 15 వేలకే, రిజి॥ & మిగత 6500x16 నె॥ వాయిదాలు, Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్, Nr. సువర్ణ భూమి. 9505289998 [HA-5825]

■ యాదాద్రి సురేంద్రపురి వెనకాల ఓపెన్ ప్లాట్స్ కలవు. 10 వేల బుకింగ్‌తో EMI సౌకర్యం కలదు. సంప్రదించండి. బాబుగౌడ్: 7013704345 [H-693863]

■ ఇల్లు కట్టుకోవడానికి 150 గం॥ 1.49 వేలకే షాద్‌నగర్, మోమీన్‌పేట్, వికారాబాద్, సంగారెడ్డి, యాదగిరిగుట్ట, చౌటుప్పల్, 7 వేలకే బుకింగ్ & 7000X20 నె॥. 9542671999 [HA-5827]

■ షాద్‌నగర్ మీదుగా నిర్మించబడుతున్న రీజనల్ రింగ్ రోడ్డుకు దగ్గరగా 10 సం॥ ఉచిత సంరక్షణ సకల సౌకర్యాలతో ప్రభుత్వ అనుమతులున్న 4 లక్షల విలువైన గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు కలవు. ఫోన్: 9063896536 [HA-030]

■ ముద్ర రిసార్ట్స్ రామోజీ ఫిల్మ్‌సిటీ చౌటుప్పల్ టోల్‌ప్లాజా దగ్గర 100 ఎ॥లో శ్రీ గంధం ప్లాంటేషన్స్‌తో ఫాం ల్యాండ్ ప్లాట్స్ & రిసార్ట్స్‌లో మెంబర్‌షిప్ లైఫ్ టైమ్ ఫ్రీ: 8897318726. [HA-5828]

■ గండి మైసమ్మ 'X' రోడ్ వద్ద, ORR లోపల న్యూ HMDA అప్రూవ్డ్ వెంచర్‌లో ఇంటి స్థలాలు with LP No: 0046/HMDA/ 2017. చ॥గ॥ రూ. 13,700/-లకే. బ్యాంక్ లోన్స్ & స్పాట్ రిజి॥. 9951381533. [H-691358]

■ విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 93906 65999 [B-365]

■ రాజేంద్రనగర్‌కు శంషాబాద్‌కు దగ్గరలో రంగారెడ్డి జిల్లానందు లోకల్ బస్సుల 100 గ॥ 1,50,000/- మాత్రమే EMI, ఫ్రీ రిజి॥ & సైట్ విజిట్ ఫ్రీ, @ Maathru Bhoomi Housing Pvt Ltd, # 73/A, 2nd ఫ్లోర్, మాస్టర్‌బ్లిస్ అపార్ట్‌మెంట్, శివబాగ్ కాలనీ, అమీర్‌పేట్. Ph: 9849973149, 23739969. [HA-6892]

■ Adibatla HMDA అప్రూవ్డ్ All డెవలప్డ్ ప్లాట్లు Near TCS, CTS, TATA ఏరోస్పేస్, BDL, Exit no-12, వండర్‌లా. 9618882020. [HA-1550]

■ షాద్‌నగర్ టౌన్‌లో 100 గ॥ 1,50,000/- EMI (నెలకు 5 వేలు మాత్రమే) ఫ్రీ రిజి॥, సైట్ విజిట్ ఫ్రీ, సంప్ర: Maathru Bhoomi Housing Pvt Ltd, # 73/A, 2nd ఫ్లోర్, మాస్టర్ బ్లిస్ అపార్ట్‌మెంట్, శివబాగ్ కాలనీ, అమీర్‌పేట్, Ph: 8185936389, 040-40246023. [HA-6893]

■ Company Direct HMDA Plots @ BB Nagar. Inside RRR, MMTS, NIMS, AIIMS & 100' Bus Rd. Face. Buy 200 Sq.Y. & Get 20 G. Gold Coin. Limited Offer. Ph:9949912266 [H-693971]

■ N/E Corner Plot 1783 Sq.Yds. with 3 Sided 40 Ft. Road for Sale at Gandi Maisamma Before ORR Suites for Apts. Cont. 9866568999. [H-691453]

■ Thimmapur Open Plot for Sale, Sujeevan Group, Jayalakshmi Nagar, Mallapur (V), Rate: 2999/- per Sq.Yd. Plot Size: 150, 300, 450, 600, 750, 1000, Site Visit: 9133890666, 7997853399. [H-693349]

Services

■ Festival season offer: Advertise your product/ service On 32sft digital screen 900 times P.M .Pay 1 month &we will give you another month free For direct customers only (t& c apply).ph : 040-27120669/ 40124813. [H-693678]

FOR SALE

■ శ్రీ శక్తి గణపతి ఎలక్ట్రానిక్స్ LED T.V.లు మొబైల్ ఫోన్లు, A/C, ఫ్రిజ్‌లు, I ఫోన్లు, బ్రాండ్ న్యూ కొనబడును. సంప్ర: 7207607746. [HA-366]

■ ఎలక్ట్రానిక్ వస్తువులు ఏవైనా అమ్మబడును/ కొనబడును. వివరాలకై సంప్రదించండి: 9985014638. [H-691359]

■ శ్రీ ఎలక్ట్రానిక్స్ LED, TV's, Laptops, Smart Phones, AC, Brand New అమ్మబడును, కొనబడును. ఫోన్: 9581957182. [H-691363]

■ మయూర్ ఎలక్ట్రానిక్స్. LED, LCD, TV'S, Smart Phones, Laptops, AC, Fridge Brand New అమ్మబడును, కొనబడును. Ph: 9618879342, 8297979123. [H-691315]

ASTROLOGY

■ బాబా బషీర్ ఖాన్ వ్యాపారంలో నష్టం, ప్రేమ, వివాహం, విద్య, విదేశీయానం, సంతానం, ఆర్థిక సమస్యలు మొ॥ సమస్యలకై వెంటనే సంప్ర: 9989689194. [H-693188]

■ బాబా జుబేర్‌ఖాన్ బెంగాళీ మీ ఏ విధమైన సమస్యలకైనా వెంటనే పరిష్కారం. వ్యాపారం, ప్రేమ వివాహం, విడాకులు, సంతానం, విదేశీయానం, విద్య, సినీ రంగం, ప్రేమలో మోసం మొ॥ సంప్ర: బాబుఖాన్ ఎస్టేట్, బషీర్‌బాగ్. 9951910135. [H-693187]

■ బ్రహ్మనాడి 8,700 సంవత్సరాలు నాటి యోగుల భాష ఆధారంగా మీ బ్రొటనవేలు చూసి పరిష్కారాలు చెప్పబడును. ఆవుతు సోమశేఖర రెడ్డి, బసంత్‌నగర్, కాచిగూడ 'X'రోడ్. 9848372482 [HA-48324]

■ మీ వ్యక్తిగత, కుటుంబ, వ్యాపార, వివాహ సమస్యలకు మరియు క్లిష్టమైన జటిలమైన సమస్యలకు మాత్రమే సంప్రదించండి. 40 సం॥ల అనుభవం. 9494574550, 9885474381. [H-618936]

BUSINESS SERVICE



BUSINESS OFFER

■ బ్యాంకులు/ సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ఫోన్: 9550961658. [H-693234]

■ బ్యాంకులు/ సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ఫోన్: 8106775655 [H-693925]

■ బ్యాంకులు/ సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ఫోన్: 9885888335. [H-693233]

■ బ్యాంకుల్లో / సంస్థల నుండి తాకట్టులో ఉన్నా మీ బంగారన్ని విడిపించి అధికధరకు కొనబడును సంప్రదించండి. ఫోన్: 8501962695 [H-691062]

■ బ్యాంకులు, ప్రైవేట్ సంస్థలు నుండి తాకట్టు పెట్టిన మీ బంగారన్ని మాడబ్బుతో విడిపించి మర్కెట్ ధరకు కొనబడును సంప్రదించండి. ఫోన్: 9133104681 [H-691063]

■ బ్యాంకుల్లో / సంస్థల నుండి తాకట్టులో ఉన్నా మీ బంగారన్ని విడిపించి అధికధరకు కొనబడును సంప్రదించండి. DSNR: 9550075465 [H-691407]

■ మా వ్యాపారానికి వృద్ధి కొరకు పెట్టుబడి దారులు కావలెను.ఒక ఎకరము భూమి సెక్యూరిటీగా అగ్రిమెంట్, పోస్ట్‌డేటెడ్ చెక్‌లు ఇవ్వబడును. 9948213456/ 9133558833 [H-693347]

■ ఆయిల్‌టిన్ కేప్స్ తయారు చేయు మిషన్లు అమ్మకం. అధిక ఆదాయం పొందండి. ముడి సరుకు ఇచ్చి తయారైనవి కొంటాం. అగ్రిమెంట్ కలదు. సంప్ర॥ RJ ఎం॥ ప్రై॥ 95818 55164. [R-127]

■ సత్యదేవ ప్లాస్టిక్ పరిశ్రమ. మిషన్లు అమ్మకం. నెలకు అధిక ఆదాయం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. సెల్ : 98854 34599. [R-135]

■ Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి, విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595429]

■ Investment Opportunity in Digital Health Care and Media with Very Good ROI. Contact Serious Investors only. Ph: 9032064466. [H-693565]

CHITS & DEPOSITS

■ కపిల్ చిట్స్‌లో 1 నుండి 50 లక్షల వరకు న్యూ చిట్స్ కలవు మరియు పెండింగ్ చిట్స్ ఇప్పించబడును. సంప్ర॥ ఉపేందర్ రెడ్డి. ఫోన్: 9705713305 [H-693398]

■ కపిల్ & శ్రీరామ్ చిట్స్ 1L-50L వరకు చిట్స్ న్యూ & వేకెంట్ చిట్స్. 5L-50L వరకు వేసిన వారికి 2000/- వర్త్ గిఫ్ట్ కలదు. & బిజినెస్, పర్సనల్ లోన్స్. 9948208005/8523823075 [H-691558]

HOME NEEDS



PEST CONTROL

■ హిందుస్థాన్ పెస్ట్ కంట్రోల్ వారి వాసన లేని మరకలు పడని ISI కెమికల్స్‌తో చదలు, బొద్దింకలు నివారించే సంస్థ 5 సం॥ గ్యారంటీ. ఫోన్: 9059989604, 7981533849. [HA-499]

■ వినయ్ పెస్ట్‌కంట్రోల్ (2003 స్థాపనం) బొద్దింకల నివారణ 1 సం॥ గ్యారంటీతో 350/-, చెదల నివారణకు 5సం॥ల గ్యారంటీ 2BHK 1500/-, 3 BHK 2000/-, AMC కలదు. హోటల్స్, మాల్స్, ఫాం హౌసెస్. సంప్ర: 9248011114. [H-595543]

■ OM KSR Pest Control చెదలు ఫ్లైఉడ్/ డోర్స్, కబోర్డ్స్, ఫర్నిచర్ నుండి పౌడర్ రాలుట 10సం॥ గ్యా॥ లిజర్డ్, బొద్దింకలు, కిచెన్, స్ప్రే జెల్ Rs. 499/-.ఫోన్:9550446581, 9666566081. [H-691061]

TOURS & TRAVELS



■ 11/9/17న కావేరి పుష్కర యాత్రతో కలిపి దక్షిణ దేశయాత్ర భవానీ, శ్రీరంగం, అరుణాచలం, కన్యాకుమారి, రామేశ్వరం, తిరుపతి 11 రో॥, 25 యా॥, రూ. 12,500/-. సంప్ర: భాస్కర్‌రావు, 9848486847 [H-693432]

Wanted

■ ప్రముఖ బ్యాంక్ DSA లో పనిచేయుటకు M/F టెలీ కాలర్స్ అర్జెంట్‌గా కావలెను. Qly: ఇంటర్ - డిగ్రీ, జీతం + ఇన్సెంటివ్స్, Opp: మోర్ సూపర్ మార్కెట్, చిక్కడపల్లి, RTC 'X' రోడ్. 8143900997, 8978184097. [H-691066]

■ క్యాటరింగ్ బాయ్స్ అర్జెంటుగా కావలెను. 5 & 3 స్టార్ హోటల్స్, సినిమా షూటింగ్స్, ఫంక్షన్స్‌కు క్యాటరింగ్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. డైలీ 300-600, జీ: 15000/- రూం+ వసతి+ భోజనం ఫ్రీ. 9391154732. [H-693926]

■ ప్రముఖ కంపెనీ కూకట్‌పల్లి నందు పనిచేయుటకు టెలికాలర్స్ Females కావలెను. జీతము+ ఇన్సెంటివ్స్. Contact: 9533186962. [HA-962]

VAMSIRAM BUILDERS

Wanted Personnel for the following posts who are well Experienced in construction of High Rise Commercial Buildings to work in HYDERABAD.

- SENIOR SITE ENGINEERS
- SURVEYORS WITH TOTAL STATION EXPERIENCE

Interested persons can apply before 25-08-2017 - 5.00 pm

operationsvrb@gmail.com

■ స్పాట్ జాయినింగ్ All Pvt బ్యాంక్ ఏజెన్సీలలో 400 ఖాళీ పోస్టులకు M/F స్టాఫ్ కావలెను. జీతం: 19,000/-, Q: 10 to PG. అన్ని ఏరియాలకు. Ph: 9010129425, 8897051375. [H-693924]

■ అర్జంటుగా ప్రముఖ లిమిటెడ్ కం॥లకై డెలివరీ(బైకర్స్), కా॥సెం॥, HR, Admin, Acnts, కం॥ ఆపరేటర్. D/N. కా॥. Q: 10th-PG, B.Tech, MBA. జీ:Up to 20K. Ph:9666458157 [H-693869]

■ యూసఫ్‌గూడలో గల జెడ్ జిమ్ హెల్త్‌కేర్ సెంటర్‌లో పనిచేయుటకు 10th ఆపైన 20సం॥ - 35సం॥ లోపుగల స్త్రీలు కావలెను. పరిసర ప్రాంతాలవారికి ప్రాధాన్యత సంప్ర: 9700084363, 040-40155482 [H-693676]

■ ECIL దగ్గరలోగల రాంపల్లి మరియు నాగారంలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 గం॥లు నెలకు జీతం: 9600/- ఫ్రీ రూం కలదు. Q: SSC పాస్/ ఫెయిల్ ఎత్తు: 5'6" వయస్సు: 22-40 సం॥లోపు. సంప్ర॥ 8555914161, 9866612244 [H-691309]

■ మల్కాజ్‌గిరి ఆనంద్‌బాగ్‌లో గల Swamij Fasshions నందు Marketingగా పని చేయుటకు 16 మంది యువకులు కా॥ జీతం: 7000 + 3000 +Insetives Bike must అః10th-డిగ్రీ. Ph: 86398 44648 [G-597344]

■ 100% కన్సల్టెన్సీకాదు! స్పాట్ జాయినింగ్. MNC కంపెనీ రిక్రూట్‌మెంట్ ఆఫీస్ మేనేజ్‌మెంట్ కై M/F, D/N, P/F, స్టాఫ్ కావలెను. Q:10th-PG,. Sal: 9K-20K. ఫోన్: 9704060937, 9704060867. [H-691019]

■ డైరెక్ట్‌జాబ్. 5స్టార్ హోటల్స్‌లో పనిచేయుటకు క్యాటరింగ్ బాయ్స్ కావలెను. డైలీ & వీక్లీ పేమెంట్స్ 9 గం॥ 300. 18 గం॥ 600+ ఫుడ్+రూమ్. కన్సల్టెన్సీ కాదు. Age: 18-30. Ph: 9618698546. [H-693235]

■ సెక్యూరిటీ గార్డ్స్, సె॥సూపర్ వైజర్స్, హౌస్‌కీపింగ్, హెల్పర్స్, లేడీ గార్డ్స్ కావలెను. ఉప్పల్, హాబ్సిగూడ, నాచారం, L.B.నగర్, బోడుప్పల్ ఏరియాలలో కావలెను. జోసెఫిన్ సెక్యూరిటీ సర్వీసెస్. 7032210459. [H-693429]

■ సెక్యూరిటీ గార్డ్స్, ASO లు కావలెను. ఏరియాలు చందానగర్, బాలానగర్, గండి మైసమ్మ, దిల్‌సుఖ్‌నగర్, జీడిమెట్ల, మియాపూర్, 12గం॥ డ్యూటీ Qly: SSC పైనా, జీ: 9-11000. ఫోన్: 9885657755, 9885267755. [H-691554]

■ రాఘవ ఆటో ఫైనాన్స్‌లో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ వెహికల్ సీజర్స్ రికవరీ ఎగ్జిక్యూటివ్స్, Exp 0-2 కావలెను. నాంపల్లి. 7680880500, 9100204445. [H-691452]

WANTED

■ 5 స్టార్ హోటల్స్‌లోకి క్యాటరింగ్ బాయ్స్/ గర్ల్స్ కావలెను. గర్ల్స్ 600-1200/- బాయ్స్ 450-900. P/F టైం రూం+ మీల్స్ స్పాట్ పేమెంట్స్. 7997777254, 9666847563.

■ స్పాట్ జాయినింగ్ జీతం: 18,000/- తెలుగు కాల్‌సెంటర్ 350 ఖాళీ పోస్టులకు (only Female) స్టాఫ్ అర్జెంటుగా కావలెను. Q:10th-P.G, All ఏరియాస్. 9603525008, 8801828921.

■ డైరెక్ట్ తెలుగు మాట్లాడే కాల్‌సెంటర్లలో M స్టాఫ్. Q:10th-P.G, జీ:10-18,000/- Exp. ఉప్పల్, KPHB, అ॥పేట్, సి॥బాద్, MP, ECIL, DSNR.:9525792337, 9912522479.

■ R బస్సు నడుపుటకు హెవీ లైసెన్స్ ఉన్న డ్రైవర్లు కావలెను. BHEL, RC పురం, చందానగర్, మియాపూర్ వారికి ప్రాధాన్యత. జీతం: 15 రోజులకి, 13 వేలు. ఫోన్: 7330941424, 7995436479.

■ అనుభవంగల సెక్యూరిటీ గార్డ్స్ నిజాంపేట్, ఏరియాలో కావలెను. చదువు SSC, జీతం: 11,000/-. ఫోన్: 69996992, 7675980623, 7675980619.

■ ఆన్‌లైన్ కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన ల్యాప్‌టాప్ ఉన్న లేడీ ఎంప్లాయిస్ కావలెను. సంప్ర: 9985888870/ 7013102626

■ అర్జెంటుగా రిసెప్షనిస్ట్ (జీతం 15K & ఆఫీస్ బాయ్స్ కావలెను. Ad Solutions Ltd., Begumpet, Hyd. Ph: 8885255955/ 40021698

■ ఇంట్లో ఉండి ఇంటిపని, వంటపని, బేబీకేర్, టెలికాలర్స్ (F) చూసుకొనుటకు ఆడవాళ్ళు కావలెను. 24 Hrs హిందీ, తెలుగు వచ్చి ఉండాలి. జీ॥ 8,500 - 14,000/- ఫ్రీ వసతి+ భో॥ ఫోన్: 8712913051, 9849752930

■ అర్జెంటుగా (తెలుగు) మాట్లాడే కాల్ సెంటర్లకు M స్టాఫ్ LB నగర్, DSNR, ఉప్పల్, ECIL, సి॥బాద్, అ॥పేట్, KPHB, మె॥పట్నం, బ॥హిల్స్, హై॥సిటీ. Q: 10th-PG జీ॥ 8-18K P/F డే/నైట్. ఫోన్:8801237500

■ స్పాట్ జాయినింగ్ జీ॥ 18000 M బ్యాంక్ ఏజెన్సీలలో 400 పోస్టులకు M/F స్టాఫ్ కావలెను. Q: 10th to PG. All ఏరియాస్ Age: 20-35. Ph: 9177282460, 9553374370.

■ డైరెక్ట్ జాబ్స్: D బ్యాంక్ ఏజెన్సీలకు తెలుగు/ ఇంగ్లీష్/ హిందీ కా॥సెం॥ టెలికా॥, రిసెప్ష॥, డేటా ఎంట్రీ, కలెక్ష॥, పికి॥ M/F, F/Exp./ P/F టైం, జీ: 14K-20K, Qly:10-PG. ఫోన్:7013471935, 9000618685

■ త్వరలో ప్రారంభం కాబోతున్న ఫుట్‌వేర్ షోరూమ్‌లో పనిచేయుటకు అనుభవంగల సేల్స్‌మెన్స్ కావలెను. మంచిజీతం + ఇన్సెంటివ్స్. ఏరియా నేరేడ్‌మెట్. ఫోన్: 9573958936/9700027555

■ వెబ్‌డిజైనర్స్ & ఇంటర్నెట్ M కాన్సెప్ట్స్ కావలెను. నిజాంపేట్ 6 km చుట్టుప్రక్కలవారు సంప్ర: 040-48524666. foodbowlshyd@gmail.com

■ ఇంటి వద్దే ఉంటూ హ్యాండ్‌రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలె ను.మీ పూర్తి అడ్రసు SMS చేయండి సంప్ర: 9666272265.

■ ఉప్పల్ బస్ డిపో దగ్గర గల మా సంస్థలోని పనిచేయుటకు Male/Female టెలికాలర్స్ మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను ఫోన్: 7095730700/9704139366

■ అమీర్‌పేటలో పనిచేయుటకు ఫీల్డ్ ఎగ్జిక్యూటి వ్స్ (M) Bike తప్పనిసరి లేడీ టెలికాలర్స్ (తెలుగు) మంచి జీతం + ఇన్సెంటివ్స్. స్పాట్ జాయినింగ్. సంప్ర॥ 8801920403, 8374332220.

■ ఇంట్లో ఉండి వంటపని, పిల్లలను చూసుకొనుటకు లేడీస్, పేషెంట్ కేర్స్ (M/F) & డ్రైవర్స్ (M) కావలెను. జీ: 9000/- - 20,000/- + బోనస్. ఫుడ్ రూం ఫ్రీ. 9030517771, 8185890206.

■ చదువున్నా/ లేకున్నా ఉచిత నర్సింగ్ ట్రైనింగ్ ఇచ్చి జాబ్ చూపించబడును. నర్సింగ్ కేర్, పేషెంట్‌కేర్ కొరకు స్త్రీ/పు॥ కావలెను. జీ: 8000-16వేల వరకు. ఉచిత వ॥ భో॥. ఫోన్: 9010137634, 9966310431.

■ డైరెక్ట్ జాబ్: బాలానగర్‌లోని కార్పొరేట్ కంపెనీకి సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సె॥గార్డ్స్ వెంటనే కా॥. జీ: 12వేలు/ 8గం॥, 9000/- 8గం॥. ఫోన్: 9492494292, 8897475304.

■ మియాపూర్, మదీనాగూడ, కొ॥, బాలానగర్, బాచుపల్లి ఏరియాలకై సెక్యూరిటీ సూపర్ వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, లేడీ గార్డ్స్ కా॥. జీ: 8-12వేలు. రూం ఫ్రీ. కన్సల్టెన్సీ కాదు. 7993293604, 9000405638.

■ S నగర్/ అమీర్‌పేట్ కాల్‌సెంటర్, టెలికాలర్స్, కస్టమర్‌కేర్, కంప్యూటర్ ఆప॥, వ: 18-30, D/N షిఫ్ట్స్, M/F, మంచి జీతం, # 303, గ్రీన్ హౌస్, పాస్ పోర్ట్ ఆఫీస్ ప్రక్కన, మైత్రి వనమ్. 9391339848.

■ ప్రముఖ బ్యాంక్ (కంపెనీలలో జాబ్స్ 10th (inter) B.Com/ M.Com/ B.Sc/ M.Sc, B.Tech, ITI, Diploma, All Jobs అన్ని ఏరియాలకు Fre/ Exp. జీ: 16వేలు పైన 9866687141/ 9676880208.

■ కేశినేని కార్గో క్యారియర్స్ కొరకు అనుభవజ్ఞులైన (HTV) లైసెన్స్‌డ్ డ్రైవర్స్ కావలెను. ఒరిజినల్ లైసెన్స్‌తో సంప్రదించండి. 9618272233

■ M బ్యాంక్స్ D N లలో M స్టాఫ్ కావలెను. Q:10th to PG, జీ॥16K to 20K+ Inc. అన్ని ఏరియాలకు కావలెను. ఫోన్: 9000734626, 9951312464.

■ ప్రముఖ కంపెనీకి మీ ఇంటి వద్దే ఉంటూ పార్ట్‌టైం పోస్టల్ కవర్స్ పై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పు కావలెను. weakly Payments. సెల్ : 70329 51147.

■ W 50No's Marketing Exe 200 No's Inter Pass/Fail Sal: Upto 20000/- + T.A. M/s. Infomedia, Ph: 9441953377, 040-40131138.

■ U & Field Excutives. Good Salary+Ince., Direct Joining. P.No.508, Topaz Building, Panjagutta. Ph: 9177138323, 9550108315

■ W in English, Hindi, Telugu. Salary: 6500 to 8500/-, Contact: LB Nagar, Kothapet, Near Karachi Bakery. Ph:7993615323

■ W experience in Tally interested Candidates. Please forward your Resume: accthyd999 @gmail.com, Ph: 9492429285/ 7095024285

■ U Electricians, Carpenters, BMS Operators for MNC Company Nr. Hitech City. 9652778723, 9000568118.

■ B Drivers & Helpers Qly: 10th+ Good Salary+ incentives Two Wheeler must @ Balkampet Petrol Bunk. 9849053538, 8142618373.

FACULTY TEACHERS

■ F Education M.R with 10 yrs Teaching Experience in College. Cont: Elakurru, Krishna Dist. Ph: 9441195424/ 9959103856

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రాములు కుటుంబాన్ని ఆదుకోరూ!

- ఆత్మహత్యకు పాల్పడి రెండేళ్లయినా అందని సాయం
- కుటుంబ భారం మోస్తున్న రాములమ్మ
- తల్లికి చేదోడువాదోడుగా ఉంటున్న కుమారుడు శ్రీశైలం



రాములు (ఫైల్)



కొడుకు, కూతురుతో రాములమ్మ

కొందుర్గు(షాద్‌నగర్): పంటలు పెట్టుబడి కోసం చేసిన అప్పులు తీర్చలేక రైతు రాములు ఆత్మహత్య చేసుకొని రెండేళ్లు కావస్తున్నా ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థిక సహాయం అందకపోవడంతో ఆ కుటుంబ దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడు తోంది. మృతుడి భార్య రాములమ్మ కుటుంబ భారం మోయలేక ఇబ్బందులకు గురవుతోంది. జిల్లేడ్ చౌదరిగూడ మండలం జాకారంనకు చెందిన ఉగ్గి రాములు (39) 2015 అక్టోబర్ 16న పొలం వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకు న్నాడు. రాములుకు భార్య రాములమ్మ, కుమారుడు శ్రీశైలం, కూతుళ్లు హేమలత, శ్రీలత ఉన్నారు.

పిల్లలకు తనే తానై..

భర్త మరణించడంతో రాములమ్మ తన పిల్లలకు అన్నీ తానైంది. భర్త బతికి ఉండగానే పెద్ద కూతురు హేమలత పెళ్లి చేశారు. కుమారుడు శ్రీశైలం, మరో కూతురు శ్రీలతను రాములమ్మ పోషిస్తోంది. ఉన్న కొద్దిపాటి పొలంలో ప్రస్తుతం మొక్కజొన్న సాగు చేసింది. అర ఎకరం పొలంలో కూరగాయలు వేసింది. పండించిన కూరగాయలను చౌదరిగూడ, చౌడాపూర్, గాలిగూడ తదితర సంతల్లో అమ్ముతూ వచ్చిన డబ్బులతో కుటుంబ అవసరాలను తీర్చుకుంటోంది.

గురుకుల సీటు వచ్చినా..

శ్రీశైలం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. ఇతడికి గురుకుల పాఠశాలలో సీటు వచ్చినా వెళ్లలేకపోయాడు. స్థానికంగానే విద్య నభ్యసిస్తూ ఇంటివద్ద తల్లికి చేదోడువాదోడుగా నిలుస్తున్నాడు. వీరు ఉంటున్న ఇల్లు శిథిలావస్థకు చేరడంతో వ్యవసాయ పొలం వద్ద గుడారం ఏర్పాటు చేసుకుని ఈ కుటుంబం నివసిస్తోంది.

కార్యాలయాల చుట్టూ తిరిగినా..

రాములు ఆత్మహత్య అనంతరం ఆర్థిక సహాయం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండాపోతోందంటూ రాములమ్మ ఆవేదన వ్యక్తంచేస్తోంది. రాములు ప్రస్తుత వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం విఠలాపురం శివారులోని తన పొలం వద్ద పురుగుల మందు తాగి మృతి చెందాడు. అప్పట్లో ఈయన కొందుర్గు మండలం జాకారం గ్రామ వాస్తవ్యుడు. దీంతో రాములు ఆత్మహత్యకు సంబంధించి తమ పరిధిలోకి రాదని కుల్కచర్ల తహసీల్దార్, తమ పరిధిలోకి రాదని కొందుర్గు తహసీల్దార్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించలేదు.

జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ..

కాగా, జిల్లాల విభజన అనంతరం స్థానిక నాయకుల సహాయంతో బాధిత కుటుంబం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రఘునందన్‌రావుకు వినతిపత్రం అందజేశారు. దీంతో అధికారులు స్పందించి రాములమ్మ కుటుంబాన్ని సందర్శించారు. రాములు ఆత్మహత్యకు సంబంధించి వివరాలు సేకరించారు. అనంతరం ఆర్థిక సహాయం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. కానీ ఇప్పటివరకూ ప్రభుత్వం నుంచి బాధిత కుటుంబానికి ఎలాంటి ఆర్థిక సహాయం అందలేదు. ఈ విషయమై తహసీల్దార్ బాల్‌రాజ్‌ను వివరణ కోరగా.. రాములు ఆత్మహత్యకు సంబంధించి విచారణ జరిపి నివేదిక పంపించామని, త్వరలోనే ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు.

కిక్‌బాక్సింగ్ జిల్లా కార్యవర్గం నియామకం



కిక్‌బాక్సింగ్ కార్యవర్గ సభ్యులు

శంషాబాద్(రాజేంద్రనగర్): ఒలింపిక్ సంస్థ గుర్తింపు పొందిన కిక్ బాక్సింగ్ జిల్లా కార్యవర్గాన్ని ఆదివారం శంషాబాద్ పట్టణంలో నియమించారు. కిక్‌బాక్సింగ్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.మహిపాల్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడిగా మైలార్‌దేవ్‌పల్లికి చెందిన మామిళ్ల నర్సింగ్‌రావు నియమితులయ్యారు. ఉపాధ్యక్షుడిగా పి. నర్సింగ్ రావు, ప్రధాన కార్యదర్శిగా కుసుమ ప్రవీణ్‌కుమార్, సంయుక్త కార్యదర్శులుగా పి.శశికాంత్, ఎం. శ్రవణ్‌కుమార్, కోశాధికారిగా ఎస్. శివ, కార్యవర్గ సభ్యులుగా వినోద్, వై.శివకుమార్,జి.శ్రీను, డి. కిరణ్, శ్రీకాంత్‌గౌడ్, ఉమేష్‌చారి,. చందు, విశ్వనాథ్, జి.సురేష్ కుమార్‌లు నియమితులయ్యారు.

ఉపాధి బిల్లులు చెల్లించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య

ఇబ్రహీంపట్నం: ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శివరాల లక్ష్మయ్య డిమాండ్ చేశారు. రాయపోల్‌లో ఆదివారం నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉపాధి బిల్లులు రాక కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. డబ్బుల కోసం కార్యాలయాలు, బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే బిల్లులు చెల్లించాలని లేనిపక్షంలో ఎంపీడీఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. సమావేశంలో సంఘం నాయకులు నర్సింహ, శ్రీహరి, గువ్వల పాండు, బరిడ నర్సింహా, కృష్ణ, సత్తయ్య, నర్సింహులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి ఇంద్రకరణ్



సీతారాంరెడ్డి కుటుంబ సభ్యులతో ఇంద్రకరణ్‌రెడ్డి

కందుకూరు: మండల పరిధిలోని రాచులూరులో ఇటీవల మృతి చెందిన ఆ గ్రామ మాజీ సర్పంచ్ వెదిరె సీతారాంరెడ్డి కుటుంబ సభ్యులను ఆదివారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పరామర్శించారు. సీతారాంరెడ్డి కుమారుడు అర్జున్ అవార్డు గ్రహీత వెదిరె రవికాంత్‌రెడ్డికి సానుభూతి తెలిపారు.

రాజ్యాధికారం కోసం ఆర్యవైశ్యులు పోరాడాలి

ఏవీపీఎస్ జాతీయ అధ్యక్షుడు ప్రేమ్‌గాంధీ



సమావేశంలో మాట్లాడుతున్న ప్రేమ్‌గాంధీ

చేవెళ్ల: ఆర్యవైశ్యులు రాజ్యాధికారం కోసం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి (ఏవీపీఎస్) జాతీయ అధ్యక్షుడు ప్రేమ్‌గాంధీ అన్నారు. ఆదివారం చేవెళ్లలో ఆర్య వైశ్య చైతన్య పోరాట సమితి జిల్లా సమావేశం నిర్వహించారు. దీనికి తెలుగు రాష్ట్రాల ఏవీపీఎస్ మహిళా అధ్యక్షురాలు కల్వ సుజాత, రాష్ట్ర సలహాదారు గంప సిద్దలక్ష్మి, హైదరాబాద్ అధ్యక్షురాలు రోజా రమణి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా, పీఆర్‌టీ బాలు గుప్తా, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మధుసూదన్ గుప్తా తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రేమ్‌గాంధీ మాట్లాడుతూ.. పేద ఆర్య వైశ్యుల సమస్యలపై పోరాటం చేసేందుకే పోరాట సమితి పుట్టిందన్నారు. ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.వెయ్యి కోట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపాదికన రిజర్వేషన్లు కల్పించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నవీన్, రాఘవేందర్, అరుణ్‌కుమార్, పెంటయ్య, ఇంద్రసేన, కుంచం నవీన్, రాఘవేందర్, రమేశ్, సతీష్ పాల్గొన్నారు.

నూతన కమిటీల ఎన్నిక

ఆర్యవైశ్య సంఘం జిల్లా కమిటీ, చేవెళ్ల, షాబాద్ మండల కమిటీలను ఎంపిక చేశారు. ఏవీపీఎస్ జిల్లా అధ్యక్షుడిగా ఎం. వీరేందర్, ఉపాధ్యక్షుడిగా సీహెచ్ రాకేశ్, జిల్లా పొలిటికల్ ఇన్‌చార్జిగా పూర్ణచందర్, చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఎస్. భూపాల్, చేవెళ్ల మండల అధ్యక్షుడిగా ఎస్. రమేశ్, ఉపాధ్యక్షుడిగా సంతోష్‌కుమార్, షాబాద్ మండల అధ్యక్షుడిగా కె. మనీష్‌లు నియమితులయ్యారు.

సీపీఎస్‌కు వ్యతిరేకంగా 28న ఆందోళన

సాక్షి, రంగారెడ్డి జిల్లా: కాంట్రిబ్యుటరీ పెన్షన్ పథకం (సీపీఎస్) విధానానికి వ్యతిరేకంగా ఈ నెల 28 జాక్టో ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టనున్నారు. ఈ మేరకు రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్ కుమార్, పరమేశ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ర్యాలీలు నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు చెప్పారు. అలాగే సెప్టెంబర్ ఒకటిన చేపట్టనున్న పెన్షన్ విద్రోహ దినానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు సామూహిక సెలవు పెట్టి ధర్నాకు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

710 టీచర్ పోస్టులు ఖాళీ

▶ మొదటి పేజీ తరువాయి

మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. 2018 అక్టోబర్ నాటికి ఖాళీ అయ్యే 189 పోస్టుల్లో.. 70 శాతం పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయనున్నారు. ఈ లెక్కన 120 మంది టీచర్లకు పదోన్నతులు దక్కుతాయి. ఈ ప్రమోషన్ల ద్వారా ఖాళీ అయిన స్థానాల్లో అంతే సంఖ్యలో ఎస్‌జీటీ పోస్టులు కొత్తగా రానున్నాయి. అయితే ప్రమోషన్ల ప్రక్రియ అనేది పూర్తిగా ఏకీకృత సర్వీస్ రూల్స్‌పై ఆధారపడి ఉంది. ఇప్పటికే ఏకీకృత సర్వీస్ రూల్స్‌కి రాష్ట్రపతి ఆమోదం తెలిపిన నేపథ్యంలో.. వాటి రూపకల్పనపై రాష్ట్ర ప్రభుత్వం తలమునకలైందని సమాచారం. ఇవి రూపొందించి అమలు చేస్తేనే టీచర్లకు ప్రమోషన్లు దక్కుతాయి. అలాగే కొత్త ఎస్‌జీటీ పోస్టులు ఉద్భవిస్తాయి. ప్రమోషన్ల పోస్టులు పోను మిగిలిన 30 శాతం.. అంటే 69 పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయాల్సి ఉంటుంది. వీటిల్లో 36 ఎస్‌జీటీ, ఒక ఆర్ట్, మూడు లాంగ్వేజ్ పండిత్ గ్రేడ్–2, రెండు పీఈటీ, 27 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఉన్నాయి.

క్యాడర్/పోస్టు	ప్రస్తుత ఖాళీలు	2018 అక్టోబర్ నాటికి డీఆర్‌కు అవకాశమున్న పోస్టులు
ఎస్ఏ – ఫిజికల్ సైన్స్ (తెలుగు)	2	–
ఎస్ఏ –ఫిజికల్ సైన్స్ (ఉర్దూ)	1	–
ఎస్ఏ – జీవశాస్త్రం (తెలుగు)	7	8
ఎస్ఏ – జీవశాస్త్రం (ఉర్దూ)	1	–
ఎస్ఏ – గణితం (తెలుగు)	0	4
ఎస్ఏ – సాంఘికశాస్త్రం (తెలుగు)	43	8
ఎస్ఏ – తెలుగు	12	3
ఎస్ఏ – హిందీ	8	1
ఎస్ఏ –ఇంగ్లిష్	0	3
లాంగ్వేజ్ పండిత్ –తెలుగు	39	3
లాంగ్వేజ్ పండిత్ – హిందీ	10	–
పీఈటీ	12	2
ఎస్‌జీటీ	333	36
ఎస్‌జీటీ (ఉర్దూ)	53	–
ఆర్ట్/డ్రాయింగ్	0	1
పదోన్నతుల ద్వారా వచ్చే ఎస్‌జీటీ పోస్టులు	120	
మొత్తం	521	189

ఎస్‌జీటీ పోస్టులే అధికం..

జిల్లాలోని 1,300 స్కూళ్లలో ప్రస్తుతం మరో 521 ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయి. వీటన్నింటినీ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ విధానంలో భర్తీ చేస్తారు. వీటిలో అత్యధికంగా ఖాళీగా ఉన్న 386 పోస్టులు ఎస్‌జీటీలవే. అలాగే వచ్చే ఏడాది అక్టోబర్ నాటికి పదోన్నతులు కల్పిస్తే కొత్తగా ఏర్పడే ఖాళీలు, రిటైర్డ్ కావడంతో డైరెక్ట్ రిక్రూట్ కోటా కింద తోడయ్యే వాటిని కలిపితే మొత్తం 542 ఎస్‌జీటీ ఖాళీలు ఉంటాయని అధికారులు పేర్కొంటున్నారు. అంటే మొత్తం 710 ఖాళీల్లో.. మూడో వంతు ఎస్‌జీటీ పోస్టులే. మిగిలిన వాటిల్లో స్కూల్ అసిస్టెంట్ 101, లాంగ్వేజ్ పండిట్లు 52, పీఈటీలు 14, ఒక ఆర్ట్ టీచర్ పోస్టులు ఉంటాయి. వీటి భర్తీకి వీలైనంత త్వరలో నోటిఫికేషన్ వెలువడుతుందని అభ్యర్థులు ఆశాభావంతో ఉన్నారు.

ఆగిన ఆసరా..!

మొయినాబాద్(చేవెళ్ల): తపాలా శాఖలో కింది స్థాయిలో పనిచేస్తున్న గ్రామీణ డాక్ సేవకులు తమ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 16 నుంచి నిరవధిక సమ్మెకు దిగారు. దీంతో గ్రామాల్లో డాక్ సేవక్‌లు అందించే అన్ని రకాల సేవలు నిలిచిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలకు రూ.1000, రూ.1500 చొప్పున 'ఆసరా' పింఛన్లు అందజేస్తోంది. ఈ పింఛన్లను పోస్టాఫీసులు, బ్యాంకుల ద్వారా లబ్ధిదారులకు అందిస్తున్నారు. అందులో భాగంగా రంగారెడ్డి జిల్లాలో 1,70,124 మంది లబ్ధిదారులకు ప్రతి నెల పింఛన్లు అందజేస్తున్నారు. వీటిలో 1,22,898 మందికి పోస్టాఫీసుల ద్వారా, 47,226 మందికి బ్యాంకుల ద్వారా పంపిణీ చేస్తున్నారు. జూకు సంబంధించిన పింఛన్లను ప్రభుత్వం ఈ నెల 16న విడుదల చేసింది. జిల్లాలోని ఆసరా లబ్ధిదారులకు అందించాల్సిన రూ.19.54 కోట్లలో రూ.14.39 కోట్లు పోస్టాఫీసుల్లో, రూ.5.16 కోట్లు బ్యాంకుల్లో జమచేశారు.

లబ్ధిదారులకు అందని వైనం..

ప్రభుత్వం పింఛన్ డబ్బులు విడుదల చేసినా గ్రామీణ డాక్ సేవక్‌ల సమ్మెతో అవి లబ్ధిదారులకు అందడం లేదు. జిల్లాలో పోస్టాఫీసుల ద్వారానే అత్యధిక మందికి పింఛన్లు అందించాల్సి ఉండటంతో వారి పింఛన్ డబ్బులన్నీ పోస్టాఫీసుల్లోనే ఆగిపోయాయి. ఇప్పటి వరకు కేవలం 4 శాతం మందికి మాత్రమే పోస్టాఫీసుల ద్వారా పింఛన్లు అందినట్లు తెలుస్తోంది. ఇక బ్యాంకుల ద్వారా ఇప్పటి వరకు 40 శాతం మంది లబ్ధిదారులు పింఛన్లు తీసుకున్నారు. పోస్టాఫీసుల ద్వారా పింఛన్లు పొందే లబ్ధిదారులు తపాలా సిబ్బంది సమ్మె విరమించే వరకు ఆగాల్సిన పరిస్థితి నెలకొంది.

ఎదురు చూస్తున్న లబ్ధిదారులు...

ప్రతి నెల రెండో వారంలో పింఛన్లు తీసుకునే లబ్ధిదారులు ఈ నెలలో ఇంకా ఎప్పుడిస్తారని ఎదురు చూస్తున్నారు. తపాలా సిబ్బంది సమ్మె చేస్తున్న విషయం చాలామందికి తెలియక పోస్టాఫీసులు, పంచాయతీ కార్యాలయాల వద్ద పింఛన్లకోసం పడిగాపులు కాస్తున్నారు.

సీపీఎస్ రద్దు చేయాలి

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాణిక్‌రెడ్డి

సాక్షి రంగారెడ్డి జిల్లా : లక్షా ఇరవై వేల మంది ఉపాధ్యాయ ఉద్యోగ కుటుంబాల భద్రతను ఆందోళనకు గురి చేస్తున్న ' కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని ' రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.మాణిక్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం టీఎస్‌యూటీఎఫ్ భవన్‌లో ఎం.ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన రంగారెడ్డి జిల్లా విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1న నిర్వహించ తలపెట్టిన జిల్లా కలెక్టరేట్ల వద్ద ధర్నా కార్యక్రమానికి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఇటీవల కాలంలో చనిపోయిన, రిటైరైన ఉపాధ్యాయులు, ఉద్యోగుల కుటుంబాలు గ్రాట్యూటీ, పీఎఫ్ లేక.. కుటుంబ పెన్షన్ అందక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రాట్యూటీ వంటి కంటితుడుపు చర్యలు కాకుండా పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలన్నారు. అనంతరం సీపీఎస్ విద్రోహ దినం సెప్టెంబర్ 1 పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు ఎం.వెంకటప్ప, జిల్లా కార్యదర్శులు ఎం.విజయలక్ష్మి, రాములయ్య, కల్పన, అర్జున్‌రెడ్డి, నాగేంద్రం, అనిల్‌కుమార్, శివారెడ్డి, గోపాల్, నిరంజన్, దామోదర్, మనోరమ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నూతన పెన్షన్ విధానం రద్దు చేయాలి

టీసీపీఎస్ఈఏ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణకుమార్

శంషాబాద్ : ఉద్యోగుల జీవితాలను అగమ్యగోచరంలో పడేస్తున్న నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని టీసీపీఎస్ఈఏ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ కుమార్ డిమాండ్ చేశారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంతో ఉద్యోగులకు భద్రత లేకుండా పోతోందన్నారు. టీసీపీఎస్ఈఏ ఆధ్వర్యంలో ఉద్యోగులు ఆదివారం శంషాబాద్ సమరశంఖం పేరిట ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానంతో ఉద్యోగుల జీవితాలకు భద్రత లేకుండా పోయిందన్నారు. విధి నిర్వహణలో మరణించినవారి కుటుంబాలు రోడ్డుమీద పడుతున్నాయన్నారు. కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని ఉద్యోగులు పలమార్లు విజ్ఞప్తి చేస్తున్నా ప్రభుత్వం మాత్రం ఇంకా నిర్ణయం తీసుకోవడం లేదన్నారు. అన్ని శాఖల్లో ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. తెలంగాణ నిర్మాణంలో ఉద్యోగులది కీలక పాత్రగా గుర్తించిన సర్కారు వారికి ఇబ్బందికరంగా మారుతున్న పెన్షన్ విధానంపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.భాస్కర్, ఉపాధ్యక్షుడు దర్శన్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు తాహెర్ అలీ, ప్రధాన కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న టీసీపీఎస్ఈఏ నాయకులు

అ'పూర్వ' సమ్మేళనం

16 ఏళ్ల తర్వాత కలిసిన మిత్రులు

మొయినాబాద్(చేవెళ్ల): పదహారేళ్ల క్రితం వారంతా ఒకే పాఠశాలలో చదువుకున్నారు. పదో తరగతి పూర్తవగానే ఎవరికి వారుగా వెళ్లారు. తిరిగి వారంతా ఆదివారం ఒక్కచోట కలుసుకున్నారు. ఆత్మీయ పలకరింపులతో అలనాటి ఆటపాటలు, చిలిపి చేష్టలు గుర్తుచేసుకున్నారు. మొయినాబాద్ మండలం చిలుకూరులోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2001–02 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన 50 మంది విద్యార్థులు ఆదివారం తాము చదివిన పాఠశాలలోనే కలిశారు. ఒక్కచోట చేరి ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. వారికి పాఠాలు చెప్పిన గురువులను సైతం ఆహ్వానించారు. పాఠశాల రోజులు, అప్పుడు చేసి అల్లరి, ఆటపాటలు, జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. గురువులు బాలకృష్ణ, విజయరాజు, రంగస్వామి, నర్సింహారెడ్డి, బాల్‌రాజ్, దయానంద్‌రావు, మాధవి, శర్మ, పండరీచారి, వెంకట్‌రెడ్డి, సువర్ణరెడ్డి, రాజేంద్రప్రసాద్, షద్రక్, చందర్‌నాయక్ నాయక్‌లకు సన్మానం చేశారు.


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు

నాటుసారా తయారీ కేంద్రంపై దాడి

నందిగామ: మండల పరిధిలోని తాటిగట్టతాండ తండాలో నాటు సారా తయారీ కేంద్రంపై ఎక్సైజ్ అధికారులు ఆదివారం దాడులు నిర్వహించారు. షాద్‌నగర్ ఎక్సైజ్ సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో తండా శివారులో నాటుసారా తయారు చేస్తున్నారనే సమాచారంతో అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 5డ్రమ్ములలో నిల్వ ఉంచిన బెల్లం పానకాన్ని స్వాధీనం చేసుకున్నారు. సారా తయారీదారుడు బుచ్చినాయక్ పరారీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. గతంలో బుచ్చినాయక్‌ను నందిగామ తహసీల్దారు ముందు బైండోవర్ చేశామని అయినా అతనిలో మార్పు రాలేదన్నారు. ఈ మేరకు కేసునమోదు చేశామని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ మధుసూదన్‌రావు, శ్రీనివాసులు, రవికుమార్ పాల్గొన్నారు

చికిత్స పొందుతున్న యువకుడి మృతి

శంకర్‌పల్లి: కూరగాయలు తీసుకవెళుతున్న బొలెరో వాహనాన్ని ఎదురుగా వచ్చిన ఇసుకలారీ ఢీ కొట్టిన సంఘటనలో ఓ యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. శంకర్‌పల్లి పోలీసుల వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం చించలపేటకు చెందిన ఐదుగురు రైతులు కూరగాయలు తీసుకుని బొలేరో వాహనంలో శనివారం ఎర్రగడ్డ రైతుబజారుకు బయలుదేరారు. శంకర్‌పల్లి గ్రామశివారులోని బీడీఎల్ చౌరస్తా సమీపంలో ఇసుకలోడుతో ఉన్న లారీ బొలెరో వాహనాన్ని బలంగా ఢీ కొట్టింది. దీంతో బొలెరో వాహనంలో ఉన్న రాజు(28) మరొకరికి తీవ్ర గాయలయ్యాయి వెంటనే రాజును 108లో సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడి నుంచి మెరుగైన చికిత్సనిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న రాజు ఆదివారం మృతి చెందాడు. ఈ మేరకు ఎస్ఐ క్రాంతికుమార్ కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

హలో సాక్షి..
చేవెళ్ల: 9866507624
మొయినాబాద్: 9705444295
మొయినాబాద్‌రూరల్: 9849645874
శంకర్‌పల్లి: 9985222610
షాబాద్: 9989312826

సాక్షి రంగారెడ్డి
మన చేవెళ్ల
సోమవారం | ఆగస్టు | 21 | 2017





భగత్‌సింగ్ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. దీంతో మురుగు నీరంతా రోడ్డుపైకి వస్తుందని స్థానికులు వాపోతున్నారు. - చేవెళ్ల

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9866507624

'పంట'కు జీవం

- కళకళలాడుతున్న పంటలు
- పత్తి, మొక్కజొన్నకు మేలు
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

కురుస్తున్న చిరుజల్లులు.. మెట్ట పంటలకు ప్రాణం పోస్తున్నాయి. వారం రోజుల క్రితం వేసవిని తలపించే విధంగా ఎండలు ఉండడంతో ఆరుతడి పంటలు వేసిన రైతులు ఆందోళన చెందారు. ప్రస్తుతం అడపాదడపా పడుతున్న జల్లులతో ఆయా పంటలు తిరిగి ప్రాణం పోసుకుంటున్నాయి. – చేవెళ్ల



పచ్చగా మారిన పత్తి పంట



కళకళలాడుతున్న మొక్కజొన్న

మండలంలోని 30 గ్రామ పంచాయతీల్లో వ్యవసాయమే జీవనాధరంగా జీవిస్తున్నారు. మండలంలో చెరువులు లేకపోవడంతో అధికశాతం రైతులు వర్షంపైనే ఆధారపడి వ్యవసాయం సాగిస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ ప్రారంభంలో వర్షాలు బాగా పడటంతో సాగు మొదలు పెట్టారు. ముఖ్యంగా పత్తి, మొక్కజొన్న, కంది, జొన్న, కూరగాయ పంటలు సాగుచేశారు. పంటలు వేసిన తర్వాత వర్షాలు ముఖం చాటేశాయి. దీంతో రైతులు ఆందోళన చెందారు. చేవెళ్ల మండలంలో సాగు విస్తీర్ణం 9892 హెక్టార్లు కాగా ఖరీఫ్‌లో వర్షాలు బాగా పడటంతో 8435 హెక్టార్లలో సాగుచేశారు. పత్తి 6112 హెక్టార్లు, మొక్కజొన్న 1183 హెక్టార్లు, జొన్న 150, కంది 330, వరి 85 హెక్టార్లలో సాగు చేశారు.

జల్లులతో పంటలకు మేలు

ఇటీవల కురిసిన వర్షాలు పంటలకు ఎంతో మేలు చేస్తోంది. వర్షాలు లేని కారణంగా ప్రత్యమ్నాయ పరిస్థితులపై ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేయమని ఆదేశించింది. ఈ తరుణంలో వర్షాలు పడటంతో రైతులకు కాస్తా ఊరట లభించింది.

- దేవ్‌కుమార్, ఏడీఏ, చేవెళ్ల

న్యూస్ బాక్స్

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ



మొక్క నాటుతున్న హిందూ అసోసియేషన్ సభ్యులు

శంకర్‌పల్లి: మండల కేంద్రంలోని శ్రీరాంనగర్ కాలనీలో ఆదివారం హిందూ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. హిందూ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో ముందు తరాల వారికి ఎంతో మేలు కలుగుతుందన్నారు. ప్రస్తుత వాతవరణంలో మార్పులకు కారణం మొక్కలు పెంచకపోవమే అన్నారు. కార్యక్రమంలో సభ్యులు శ్రీధర్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి, వెంకట్‌రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'దుకాణాల టెండర్లు నిర్వహించాలి'

శంకర్‌పల్లి: శంకర్‌పల్లి గ్రామపంచాయతీకి చెందిన దుకాణాల కేటాయింపులో అవినీతి జరిగిందని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వెంకటేష్ ఆరోపించారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉన్నత అధికారులు నిజాయతీతో విచారణ చేసి వ్యాపారులకు కేటాయించిన దుకాణాలకు రద్దు చేసి, కొత్తగా టెండర్లు నిర్వహించాలని కోరారు. శంకర్‌పల్లి పంచాయతీకి చెందిన ఆస్తి ప్రతి పౌరుడికి చెందినదిగా పరిగణించాలని,వ్యాపార పరంగా బాగా అభివృద్ధి చెందిందని తెలిపారు. శంకర్‌పల్లిలో 267 దుకాణాలు ఉన్నాయని నెలకు రూ.పదివేల చొప్పున అద్దె వచ్చిన నెలకు రూ.26,70,000 ఆదాయం వస్తుందని తెలిపారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పంచాయతీకి దుకాణాల టెండర్లు బహిరంగా వేయాలన్నారు. గతంలో వ్యాపారులకు కేటాయించిన దుకాణాల సమయం ముగిసినందున కొత్తగా టెండర్లు వేయాలని మండల హిందూ అసోసియేషన్ అధ్యక్షుడు రాజ్‌కుమార్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ పంచాయతీ దుకాణాల కాలపరిమితి ముగిసి సుమారు 4 సంవత్సరాల వుతుందని టెండర్లు ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. అధికారులు స్పందించి టెండర్లు వేయాలని సూచించారు.

ముగిసిన 'వాయిస్ ఫర్ గర్ల్స్' శిక్షణ



పాల్గొన్న చేవెళ్ల సీఐ గురవయ్యగౌడ్



హాజరైన విద్యార్థినులు

చేవెళ్ల: మెరుగైన విద్యతో అభివృద్ధి చెందాలని సీఐ గురవయ్యగౌడ్ అన్నారు. చేవెళ్లలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో వాయిస్ ఫర్ గరల్స్ అనే స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన శిక్షణ తరగుతులు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు అందరూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఉన్నతమైన ఉద్యోగంతో స్థిరపడాలన్నారు. ఆ సంస్థ ఆధ్వర్యంలో 7 మంది సభ్యుల బృందం 10 రోజుల పాటు విద్యార్థినులకు పలు అంశాలపై అవగాహన కల్పించడంతోపాటు వారిని చైతన్యం చేసినట్లు పాఠశాల ప్రత్యేకాధికారి శ్వేతారెడ్డి తెలిపారు. సమాజంలో సమస్యలు ఎలా ఎదుర్కొవాలనే విషయాలను తెలియజేశామన్నారు కార్యక్రమంలో వాయిస్ ఫర్ గరల్స్ సంస్థ ఫీల్డ్ కోఆర్డినేరట్ ప్రణవి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి: బీజేపీ



నియామక పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

షాబాద్: జిల్లాలో బీజేపీని బలమైన శక్తిగా మార్చేందుకు కార్యకర్తలు తమవంతు కృషి చేయాలని బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు రాము పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆదివారం కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు. పేద బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి బీజేపీ పనిచేస్తుందన్నారు. జన్‌దన్, సుర్క్ష, అటల్‌పెన్షన్, సుకన్య పథకాల ద్వారా పేద ప్రజలను ఆదుకుంటుందన్నారు. గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులను రాష్ట్ర ప్రభుత్వం కరెంట్ బిల్లులకు కట్ చేసుకోవడం దారుణమన్నారు. కేంద్రం 69 శాతం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. బీజేపీకి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. అనంతరం బీజేవైఎం మండల ప్రధానకార్యదర్శిగా సర్దార్‌నగర్ విష్ణును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మహేష్, శ్రీశైలం, విష్ణు, మల్లేష్, నవీన్, రఘురాం, సునీల్ ఉన్నారు.

లోకల్ వాయిస్

దోమల బెడద ఎక్కువైంది



గ్రామాల్లో దోమల బెడద అధికమైంది. ఇళ్లల్లో సాయంత్రం సమయాల్లో ఉండలేక పోతున్నాం. ఇళ్ల మధ్యన గడ్డి, పిచ్చి మొక్కలు కూడ అధికంగా ఉండడంతో దోమలు పెరిగిపోతున్నాయి. అదే విధంగా మురుగు కాల్వలు తీయకపోవడంతో దుర్వసన వెదజల్లుతోంది. ప్రజాప్రతినిధులు, అధికారులు బ్లీచింగ్ ఫౌడర్‌ను చల్లడం లేదు.

- రమణగౌడ్, ఆమ్డాపూర్, మొయినాబాద్ రూరల్

సబ్సిడీపై పనిముట్లేవీ?



రైతులకు అందించాల్సిన సబ్సిడీ వ్యవసాయ పరికాలను ప్రభుత్వం అందించడం మరిచిపోయింది. ఈఏడాది రైతులకు ఎలాంటి పనిముట్లను పంపిణీ చేయలేదు. వ్యవసాయ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న ప్రయోజనం కలగడం లేదు. కలుపుతీత పరికరాలు, స్ప్రే పంపులు అవసరం ఉన్నాయి.

- నారాయణ, రైతు, చేవెళ్ల

మరిన్ని జోన్ వార్తలు 14వ పేజీలో

ఎక్కడా కనిపించడు.. ఎవరితో కలవడు

- మూడేళ్లుగా కుటుంబ సభ్యులకు అర్థంకాని పరుశురాం వైఖరి
- సంఘటనాస్థలంలో రసాయనాల ఆనవాళ్లు


పరుశురాం కుటుంబ సభ్యులు


పరుశురాం తండ్రి రాజయ్య

హయత్‌నగర్(ఇబ్రహీంపట్నం): 'తాను ఏం చేస్తున్నాడో ఎవరికీ తెలియదు... ఏ పని చేసేటోడు కాదు... పెళ్లై ఏడాది గడుస్తున్నా తండ్రి సంపాదనపైనే ఆధారపడి బతికేవాడు'... ఇదీ గత శనివారం హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని తొర్రూర్‌లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన పరుశురాం కుటుంబ సభ్యులు అతని వైఖరిపై చెబుతున్న వివరాలు. తొర్రూర్‌కు చెందిన తిప్పగళ్ళ రాజయ్య నలుగురి సంతానంలో పరుశురాం చిన్నవాడు. రాజయ్య జీహెచ్‌ఎంసీలో ఉద్యోగిగా పనిచేస్తుండగా తల్లి నాలుగేళ్ల క్రితమే చనిపోయింది. బీకాం వరకు చదివిన పరుశురాంకు గత ఏడాది పెళ్లి జరిగినా బాధ్యతతో ఏపని చేసేవాడు కాదు. దీంతో తండ్రే వీరిని పోషించేవాడు. ఏదైనా పని చేయాలని భార్య ఒత్తిడి చేసినా పట్టించుకునే వాడు కాదు. గ్రామంలో ఎవరితో కలిసేవాడు కాదని, ఎవరితో స్నేహం చేయడని స్థానికులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అనుమానాస్పద స్థితిలో పేలుడు జరగడం, మత గ్రంథాలు లభించడంతో పరుశురాం ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడి ఉండవచ్చుననే అనుమానాలు బలపడుతున్నాయి.

దొరికిందివీ....

పేలుడు జరిగిన స్థలంలో లభించిన ఆధారాలతో పరుశురాం ఉగ్రవాద చర్యలకు పాల్పడినట్లు పోలీసులు విశ్వసిస్తున్నట్లు సమాచారం. సంఘటనా స్థలంలో పేలుడుకు ఉపయోగించే రసాయనాలు లభించినట్లు తెలుస్తుంది. స్వంతంగా పేలుడు పేలుడు పదార్థాలను తయారు చేసే క్రమంలో అది వికటించి బ్లాస్టింగ్ జరిగినట్లు పోలీసులు అంచనా వేస్తున్నారు. ఎలక్ట్రిక్ ప్రెషర్ కుక్కర్‌తో రసాయనాలను అనుసంధానం చేసే క్రమంలో పేలుడు సంభవించి ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

దర్యాప్తు ముమ్మరం....

ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. సంఘటనా స్థలం నుంచి పూర్తి ఆధారాలు సేకరించిన కౌంటర్ ఇంటెలిజెన్స్ అధికారులు మృతుని గత కదలికలపై ఆరాతీస్తున్నారు. పరుశురాం ఫోన్ కాల్ డాటాను వెలికితీస్తున్నట్లు సమాచారం. ఈ సంఘటనపై జాతీయ పరిశోధనా సంస్థ(ఎన్ఐఏ) అధికారులు కూడా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. దర్యాప్తు సంస్థల వివరాలు బయటకొస్తే గాని పరుశురాం మృతి మిస్టరీ వీడే అవకాశం లేదు.

భర్త వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు

జవహర్‌నగర్: అదనపు కట్నం కోసం భర్త వేధింపులు తాళలేక ఓ మహిళ జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఎస్ఐ హయూమ్ తెలిపిన వివరాల ప్రకారం.. శివాజీనగర్ కాలనీ చెందిన జగదీశ్వరి, విశాఖపట్నంకు చెందిన ఉత్తమ్‌కుమార్‌లకు 2013లో వివాహం జరిగింది. పెళ్లి సమయంలో జగదీశ్వరి కుటుంబ సభ్యులు 10 తులాల బంగారం, ఒక కిలో వెండి, రూ.10లక్షల నగదు ఇచ్చారు. అనంతరం ఉత్తమ్‌కుమార్ భార్యను తీసుకుని లండన్ వెళ్లాడు. అక్కడ కొద్దిరోజులు బాగానే ఉన్నా ఆ తర్వాత వేధింపులకు పాల్పడేవాడు. అనంతరం ఉద్యోగరీత్యా పూనేకు రాగా, ఉత్తమ్‌కుమార్ తల్లి సుబ్బలక్ష్మి కూడా వారి వద్దే ఉండేది. సొంతంగా వ్యాపారం చేసేందుకు మరో రూ.20లక్షలు తీసుకురావాలని సుబ్బలక్ష్మితో కలిసి వేధింపులకు పాల్పడటమే కాకుండా పలుమార్లు దాడి చేశాడు. దీంతో జగదీశ్వరి పుట్టింటికి వచ్చింది.తన భర్త బంధువులైన భాస్కరరావు, విజయలక్ష్మి, ప్రసాద్ ఒత్తిడితో తనను వేధిస్తున్నాడని ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చిన్నారులపై వీధి కుక్క దాడి


చిన్నారులను పరామర్శిస్తున్న విజయారెడ్డి

ఖైరతాబాద్: ఎంఎస్ మక్తాలో వీధికుక్క చిన్నారులపై దాడి చేయడంతో 5గురు చిన్నారులకు గాయాపడ్డారు. బాధిత చిన్నారులను ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి పరామర్శించి చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. ఇకపై ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

యువతిపై లైంగికదాడి : కేసు నమోదు

బోడుప్పల్: ఒంటరిగా ఉన్న యువతిపై ఓ వ్యక్తి లైంగికదాడికి పాల్పడిన సంఘటన ఆదివారం మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ జగన్నాథ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బోడుప్పల్ న్యూహేమానగర్‌కు చెందిన యువతి(30) ఉప్పల్ జెన్‌ప్యాక్‌లో ఉద్యోగం చేస్తుంది. నిజామాబాద్ కామారెడ్డికి చెందిన ఇర్ఫాన్ అదే కార్యాలయంలో పని చేస్తున్న సమయంలో వారు ప్రేమించుకున్నారు. ఆ తరువాత కొన్ని కారణాలతో విడిపోయారు. ఈ నేపథ్యంలో పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడని సదరు యువతి గత ఏడాది ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదయ్యింది. అనంతరం ఇర్ఫాన్ ఉద్యోగం మానేసి నిజామాబాద్ వెళ్లి పోయాడు. కోర్టు కేసు నిమిత్తం నగరానికి వచ్చిన అతను ఆదివారం బాధితురాలి ఇంటికి వెళ్లి లైంగికదాడికి పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

న్యాయవాది అరెస్ట్

చైతన్యపురి: మహిళా సబ్ రిజిస్ట్రార్ విధులకు భంగం కలిగించటమే కాక ఆమెను దుర్భాషలాడినందుకుగాను ఓ న్యాయవాదిని సరూర్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సీఐ లింగయ్య కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. లింగోజిగూడకు చెందిన బైడి సుభాష్ న్యాయవాదిగా పని చేస్తున్నాడు. ఇటీవల అదే కాలనీలోని కరీముద్దిన్ ఇంటిని సుభాష్ కొనుగోలు చేశాడు. ఈనెల 17 రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు సరూర్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లాడు. అయితే హరిరామశర్మ అనే వ్యక్తి వద్ద కరీముద్దీన్ రూ.15లక్షలు అప్పుగా తీసుకుని తిరిగి చెల్లించకపోవటంతో ఇద్దరి మధ్య వివాదం నడుస్తుంది. ఈ నేపథ్యంలో రిజిస్ట్రేషన్ విషయం తెలుసుకున్న హరిరామశర్మ అక్కడికి వచ్చి కోర్టులో కేసు నడుస్తున్నందున రిజిస్ట్రేషన్ నిలిపివేయాలని అధికారులకు లేఖ ఇచ్చాడు. దీంతో సబ్–రిజిస్ట్రార్ వనజాకుమారి లీగల్ ఒపీనియన్ తీసుకున్న తరవాత రిజిస్ట్రేషన్ చేస్తానని సుభాష్‌కు చెప్పటంతో ఆగ్రహానికిలోనైన అతను ఆమెను దూషించడమేగాక డాక్యుమెంట్లు సిద్ధంగా ఉన్నందున రిజిస్ట్రేషన్ ఆపే అధికారం లేదని ఆమెతో వాగ్వాదానికి దిగి బెదిరింపులకు పాల్పడ్డాడు. సబ్‌రిజిస్ట్రార్ ఫిర్యాదు మేరకు పోలీసులు అతడిపై కేసు నమోదు చేశారు. సుభాష్ గతంలో సైబరాబాద్ కమిషనరేట్‌లో కానిస్టేబుల్‌గా పనిచేసినట్లు తెలిసింది. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా దేశవ్యాప్త సమ్మె


మాట్లాడుతున్న పీఎన్ చౌదరి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 2018 ఆగస్టు 1న దేశ వ్యాప్త సమ్మెను చేపట్టనున్నట్లు ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ ప్రధాన కార్యదర్శి పిఎన్ చౌదరి అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేసేందుకు పోరాటం చేయాలన్నారు. దేశ వ్యాప్త సమ్మెకు కార్యాచరణ రూపొందించాలని, విద్యుత్ శాఖను విభజించాలన్న 2014సవరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు, జెన్‌కో, డిస్ట్రిబ్యూషన్ సంస్థలను షెడ్యూల్డ్ పరిశ్రమల జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ తీర్మానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు హబీబ్, కిరణ్, సుధాభాస్కర్, ఈశ్వరరావు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నూతన కమిటీని ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన జాతీయ మహాసభల్లో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కెఓ హబీబ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా స్వదేశ్ దేవ్‌రాయ్, ప్రధాన కార్యదర్శిగా పిఎన్ చౌదరి, కోశాధికారిగా ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులుగా కంచన్ ముఖర్జీ, జేఎస్ రాథోర్, కార్యదర్శులుగా జై ప్రకాశ్, సుమాశేఖర్‌లతో పాటు మరికొంతమందిని ఉపాధ్యక్షులుగా, కార్యదర్శులుగా ఎన్నుకున్నారు.

భర్త తాగుడు మానడం లేదని... భార్య ఆత్యహత్య

బంజారాహిల్స్: తాగుడు మానేయాలని కోరుతున్నా భర్త పట్టించుకోవడం లేదన్న కోపంతో ఓ మహిళ ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ మక్సూద్ అలీ కథనం మేరకు..ప్రకాశం జిల్లా, లింగంగుట్ట గ్రామానికి చెందిన రామిరెడ్డి, గోవర్ధిని(25) దంపతులు బతుకుదెరువు నిమిత్తం ఇద్దరు పిల్లలతో కలిసి ఏడాది క్రితం నగరానికి వలస వచ్చారు. రామిరెడ్డి ఎమ్మెల్యే, ఎంపీల కాలనీలో ఓ భవనంలో మేస్త్రీగా పని చేస్తున్నాడు. అతను తాగుడుకు బానిసకావడంతో మద్యం మానివేయాలని గోవర్ధిని తరచూ కోరుతున్నా అతను పట్టించుకోలేదు. శనివారం రాత్రి కూడా పీకలదాకా మద్యం సేవించి వచ్చాడు. మనస్థాపానికి లోనైన గోవర్ధిని ఆదివారం తెల్లవారుజామున ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అంత్యక్రియలకు వెళ్లి వచ్చేలోగా..

- ఇంటి తాళం పగులకొట్టి చోరీ
- 21 తులాల బంగారం
- 2 కిలోల వెండి అపహరణ


వివరాలు తెలుసుకుంటున్న పోలీసులు

నేరేడ్‌మెట్: ఇంటి తాళం పగులకొట్టి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన సంఘటన నేరేడ్‌మెట్ ఠాణా పరిధిలో జరిగింది. నేరేడ్‌మెట్ సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి...సైనిక్‌విహార్‌లో ఉంటున్న మురళీధర్ శనివారం ఉదయం బంధువుల అంత్యక్రియలకు హాజరయ్యేందుకు తమిళనాడు రాష్ట్రం సేలంకు వెళ్లగా, ఆయన భార్య లక్ష్మీ అదే రోజు అల్వాల్‌లో జరిగిన బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లి, అక్కడి నుంచి సైనిక్‌పురిలోనే ఉంటున్న తన కుమార్తె ఇంటికి వెళ్లారు. రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి లోపలికి వెళ్లి బీరువాలో ఉన్న 21 తులాల బంగారు ఆభరణాలు, రెండు కిలోల వెండి, రూ.20వేల నగదు ఎత్తుకెళ్లారు. ఆదివారం ఉదయం ఇంటికి వచ్చిన పనిమనిషి ఇంటి మెయిన్‌డోర్ పగులకొట్టి ఉన్నట్లు గుర్తించి యజమానికి సమాచారం అందించింది. బాధితుల సమాచారంతో సంఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్‌టీం, డాగ్‌స్క్వాడ్ తనిఖీలు చేపట్టారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పెళ్లికి వెళ్లి వచ్చేలోగా..

ఘట్‌కేసర్: పెళ్లికి వెళ్లి వచ్చేలోగా ఇంట్లో చోరీ జరిగిన సంఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. వెంకటాద్రి టౌన్‌షిప్‌లో దిరావత్ ఉస్సేన్ మరో ముగ్గురు మిత్రులతో కలిసి ఉంటున్నాడు. తన సోదరుని పెళ్లి నిమిత్తం స్నేహితులతో కలిసి మిర్యాలగూడ వెళ్లి 19న తిరిగి వచ్చారు. గుర్తుతెలియని వ్యక్తులు గది తాళం విరగ్గొట్టి రెండు ల్యాప్‌ట్యాప్‌లు, ఒక ఐఫోన్, ఒరిజినల్ సర్టిఫికెట్లు, రూ.5వేల నగదు ఎత్తుకెళ్లాడు. అతను తన పని పూర్తి చేసుకుని కొత్త తాళం వేసి తాళం చెవిని డోర్ మ్యాట్ కింద దాచినట్లు బాధితులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి


సీతారామమ్మ మృతదేహం

జగద్గిరిగుట్ట: అపార్ట్‌మెంట్‌లో బల్కానీలో బట్టలు అరవేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి ఓ మహిళ మృతి చెందిన సంఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఎస్సై విజయ్ కథనం ప్రకారం. ప్రకాశం జిల్లా అద్దంకికి చెందిన సీతారామమ్మ పది రోజుల క్రితం నిజాంపేట్ రాఘవ రెసిడెన్సీలో ఉంటున్న కుమార్తె ఇంటికి వచ్చింది. ఆదివారం ఉదయం కుమార్తె దివ్యతో కలిసి బాల్కనీలో బట్టలు ఆరవేసేందుకు వెళ్లారు. దండంపై బట్టలు ఆరవేస్తుండగా చీర దగ్గర్లో ఉన్న విద్యుత్ తీగలపై పడటంతో కరెంట్ షాక్ తగిలి అపస్మారక స్థితికి చేరుకుంది. కుటుంబ సభ్యులు ఆమెను స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఇంటికి చేరుకున్న సాయిసుజన్



కుషాయిగూడ: క్రికెట్ మోజుతో ఇళ్లు విడిచి వెళ్లిన సాయిసుజన్ ఆదివారం ఇంటికి చేరుకున్నాడు. 70 రోజుల తరువాత అచూకీ లభ్యం కావడంతో వారి ఇంట్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా సాయిసుజన్ తల్లిదండ్రులు, పోలీసు అధికారులకు, ముంబాయిలో సహకరించిన జగన్‌బాబు, మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సాయిసుజన్ మాట్లాడుతూ క్రికెట్ అంటే తనకు ప్రాణమని ముంబయిలో మెరుగైన శిక్షణ పొంది క్రికెట్‌లో రాణించాలనే ఉద్దేశ్యంతో ఇంట్లో ఎవరికి చెప్పకుండా ముంబయ్ వెళ్లినట్లు తెలిపారు. సికింద్రాబాద్ వరకు బస్సులో వెళ్లి అక్కడి నుంచి రైలులో ముంబయ్ చేరుకున్నట్లు తెలిపాడు. నేరుగా వాంకడే స్టేడియం వెళ్లిన తనను గమనించిన ఓ వ్యక్తి తనను పలకరించడంతో అతడికి తన వివరాలు చెప్పానన్నాడు. నా వద్ద పని చేస్తే క్రికెట్‌లో శిక్షణ ఇప్పిస్తానని చెప్పడంతో అతడికి చెందిన మినరల్ వాటర్ ప్లాంట్‌లో పని చేస్తూ అక్కడే ఉండేవాడినని, మధ్యాహ్నం వరకు పని చేసి సాయంత్రం వేళల్లో క్రికెట్ కోచింగ్ తీసుకునేవాడినన్నాడు. ఇకపై ఇలాంటి పనులు చేయకుండా చదువు కోవడంతో పాటుగా తల్లిదండ్రుల సహకారంతో ఇక్కడే క్రికెట్‌లో కోచింగ్ తీసుకొని తన లక్ష్యాన్ని సాధిస్తానన్నాడు. సాయిసుజన్ రాకతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఆనందంలో మునిగిపోయారు. అతడి చెల్లి రాఖీ కట్టి సంతోషం పంచుకుంది.

అంబేడ్కర్ వర్సిటీలో సెమిస్టర్ విధానం

కాచిగూడ: విజ్ఞానంతో పాటు, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తమ విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండేలా డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఈ విద్యాసంవత్సరం (2017–18) నుంచి సెమిస్టర్ విధానాన్ని అమలు చేస్తోందని యూనివర్సిటీ కాచిగూడ స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ వి.ప్రసాద్‌రావు తెలిపారు. నూతన విధానం విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఆదివారం కాచిగూడలోని స్టడీ సెంటర్‌లో అకడమిక్ కౌన్సిలర్లకు చాయిస్ బేస్ట్ క్రెడిట్ సిస్టమ్ (సిబిసిఎస్)పై ఆయన వివరించారు. ప్రభుత్వం, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం సిబిసిఎస్ విధానానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ విద్యాసంవత్సరం నుంచి డిగ్రీ కోర్సుల్లో చేరే విద్యార్థులు చాయిస్ బేస్ట్ క్రెడిట్ సిస్టం కింద సబ్జెక్టులు ఎంపిక చేసుకోవాలన్నారు. గతానికి భిన్నంగా డిగ్రీ మొదటి సంవత్సరంలోనే బిఏ, బికామ్, బిఎస్సీ సబ్జెక్టులను ఎంచుకోవచ్చునని సూచించారు. డిగ్రీ, పీజీ కోర్సుల్లో అడ్మిషన్లు గడువు ఈ నెల 24వ తేదీ వరకు ఉంటుందన్నారు. యూనివర్సిటీలో ఉన్న కోర్సులపై అన్ని వర్గాల్లో అవగాహన కల్పించడంతో పాటు ఎక్కువ మంది విద్యార్థులు అడ్మిషన్ తీసుకునేలా చూడాల్సిన బాధ్యత కౌన్సిలర్లపై ఉన్నారు. వివరాలకు సెల్: 9849322086 సంప్రదించాలని సూచించారు.

యువర్ అటెన్షన్ ప్లీజ్...
మీ రైలు వెళ్లిపోయింది..



సికింద్రాబాద్ రైల్వేస్టేషన్
సమయం: ఉదయం 9.50 గంటలు
మైకులో ప్రకటన: యువర్ అటెన్షన్ ప్లీజ్... ఫలక్‌నుమా నుంచి లింగంపల్లి వెళ్లవలసిన ఎంఎంటీఎస్ ట్రైన్ మరికొద్ది సేపట్లో పదో నెంబర్ ప్లాట్‌ఫామ్‌పైకి వచ్చును. అంతే... అప్పటి వరకు 6, 7 నెంబర్ ప్లాట్‌ఫామ్‌లపై పడిగాపులు కాస్తున్న ప్రయాణికులంతా పదో నెంబర్‌కు పరుగులు పెట్టారు. సరిగ్గా 9.53 నిమిషాలకు ట్రైన్ వచ్చి ఆగింది. కొద్ది సేపట్లో లింగంపల్లి వైపు బయలుదేరింది. కానీ పరుగుల పోటీలో ట్రైన్ అందుకున్న వాళ్లు కొందరైతే వెనుదిరిగిన వాళ్లు చాలామంది.

- ఎంఎంటీఎస్ రాక, అనౌన్స్‌మెంట్ ఒకేసారి
- ప్రయాణికులను పరుగులు పెట్టిస్తున్న అనౌన్స్‌మెంట్
- 10 నిమిషాలు ముందు ప్రకటించే నిబంధన బేఖాతర్

సాక్షి, సిటీబ్యూరో: ఒక్క సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లోనే కాదు. ఎంఎంటీఎస్ రైళ్ల రాకపోకలు సాగించే ప్రధాన స్టేషన్లు అన్నింటిలోనూ ఇదే పరిస్థితి. రైలు వచ్చే సమయానికి అనౌన్స్‌మెంట్‌కు మధ్య సమన్వయం లేక ప్రయాణికులు ప్లాట్‌ఫామ్‌లపై పరుగులు తీయాల్సి వస్తోంది. ఉదయం, సాయంత్రం రద్దీ వేళల్లో సరిగ్గా ట్రైన్ వచ్చే సమయానికే అనౌన్స్‌మెంట్ చేస్తుండటంతో ప్రయాణికులు గందరగోళానికి గురవుతున్నారు. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ, బేగంపేట్, లింగంపల్లి తదితర అనౌన్స్‌మెంట్ సదుపాయం ఉన్న స్టేషన్లలో ఈ గందరగోళం నెలకొని ఉంది.

10 నిమిషాలు ముందే ప్రకటించాలి...

వాస్తవానికి ఏ ట్రైన్ అయినా ప్లాట్‌ఫామ్‌కు చేరుకోవడానికి 10 నిమిషాలు ముందే అనౌన్స్‌మెంట్ చేస్తారు. దీంతో ప్రయాణికులు ఎక్కడ ఉన్నా సకాలంలో ప్లాట్‌ఫామ్‌కు చేరుకోవడం సాధ్యమవుతుంది. అలాగే ప్రధాన స్టేషన్‌లలో ఏ ట్రైన్, ఏ సమయానికి, ఏ ప్లాట్‌ఫాంపైకి వస్తుందనే సమాచారాన్ని కూడా ఎల్‌ఈడీ డిస్‌ప్లేబోర్డులపై ప్రదర్శిస్తారు. దూరప్రాంతాలకు వెళ్లే రైళ్లపై ఈ ప్రకటనలు బాగానే అమలవుతున్నా ఎంఎంటీఎస్ రైళ్ల విషయంలో మాత్రం అనౌన్స్‌మెంట్‌కు, ఎల్‌ఈడీ బోర్డుల ప్రదర్శనకు, రైళ్ల రాకకు పొంతన కుదరడం లేదు. ఫలక్‌నుమా– సికింద్రాబాద్–లింగంపల్లి, నాంపల్లి– లింగంపల్లి, ఫలక్‌నుమా–నాంపల్లి, తదితర మార్గాల్లో ప్రతి రోజు 121 సర్వీసులు రాకపోకలు సాగిస్తాయి. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు, వివిధ రంగాలకు చెందిన సుమారు 1.50 లక్షల మంది ఎంఎంటీఎస్ రైళ్లలో రాకపోకలు సాగిస్తారు. అలాంటిది లోకల్ రైళ్లపై నిర్లక్ష్యం రాజ్యమేలుతోంది.

ప్రత్యేక లైన్లు.. ప్లాట్‌ఫామ్‌లు లేవు...

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లోని ప్లాట్‌ఫామ్‌లన్నీ నిత్యం రద్దీగా ఉంటాయి. ఫలక్‌నుమా నుంచి వచ్చే ఎంఎంటీఎస్ రైళ్ల సమాచారం ఆర్‌ఆర్‌సీకి చేరినప్పటికీ ఏ ప్లాట్‌ఫామ్‌పై ఆ ట్రైన్ ఆగుతుందో నిర్ధారించేందుకు మరి కొంత సమయం పడుతోంది. ఈ లోగా ట్రైన్ స్టేషన్ సమీపంలోకి రావడం, సరిగ్గా అదే సమయానికి ప్రకటన వెలువడటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. 10 ప్లాట్‌ఫామ్‌లు ఉన్న స్టేషన్‌లో ఎంఎంటీఎస్ కోసం ప్రత్యేకంగా ఒక ప్లాట్‌ఫామ్ లేదు. నాంపల్లి, కాచిగూడలోనూ 5 ప్లాట్‌ఫామ్‌లు ఉన్నా అదే పరిస్థితి. ఎంఎంటీఎస్ ప్రారంభించిన తొలిరోజుల్లోనే వీటికోసం ఒక లైన్ ప్రత్యేకంగా ఉండాలని ప్రతిపాదించారు. 15 ఏళ్లయినా ఆ దిశగా ఒక్క అడుగూ ముందుకు పడలేదు.

ఎల్‌ఈడీ ప్రదర్శన లేదు...

రైళ్ల రాకపోకలపై, సమయపాలనపై ఎప్పటికప్పుడు ప్రయాణికులకు సమాచారాన్ని అందించే ఎల్‌ఈడీ బోర్డులు లేవు. నగరంలోని 26 ఎంఎంటీఎస్ స్టేషన్ల మీదుగా రైళ్లు రాకపోకలు సాగిస్తుండగా, ప్రధాన స్టేషన్లలో మినహా మిగతా స్టేషన్లలో ఎక్కడా ఈ డిస్‌ప్లే జాడ లేకపోవడం గమనార్హం.

స్థిరమైన ప్లాట్‌ఫామ్‌లు ఉండాలి

సికింద్రాబాద్ వంటి ప్రధాన రైల్వేస్టేషన్లలో కూడా ఎంఎంటీఎస్ కోసం ఒక స్థిరమైన ప్లాట్‌ఫామ్ లేకపోవడం ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. చివరి నిమిషంలో చేసే అనౌన్స్‌మెంట్ వల్ల పరుగులు పెట్టాల్సి వస్తోంది. ప్రతి రోజు ఇదో నరకంలా ఉంది. ఆర్‌ఆర్‌సీకి సమాచారం వచ్చిన వెంటనే రైళ్ల రాకపోకలపై అనౌన్స్‌మెంట్ ఉండాలి. – విజయ్‌రాఘవన్, హైటెక్‌సిటీ

మౌలిక సదుపాయాలు లేవు

చాలా స్టేషన్‌లలో టాయిలెట్లు లేవు. తాగునీటి సదుపాయం లేదు. నిత్యం ప్రయాణికుల రద్దీ ఉండే హైటెక్‌సిటీ, బోరబండ, హఫీజ్‌పేట్, చందానగర్, హఫీజ్‌పేట్ వంటి ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండే స్టేషన్‌లలో కూడా కనీస సదుపాయాలు లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. – చందు, వారాసిగూడ

పెళ్లైన నాలుగు నెలలకే..

- వివాహిత అనుమానాస్పద మృతి
- ఉరేసుకుందని కుటుంబ సభ్యులకు..
- గుండెపోటుతో చనిపోయిందని అంబులెన్స్ డ్రైవర్‌కు చెప్పిన భర్త



మహేష్, శాంతి పెళ్లి ఫొటో (ఫైల్)

నెల్లూరు సిటీ: బ్యాంకులో ఉద్యోగం.. మంచి వ్యక్తి.. బిడ్డను బాగా చూసుకుంటాడని తల్లిదండ్రులు పెళ్లి చేసి పంపించిన నాలుగు నెలలకే ఆ యువతికి నూరేళ్లు నిండాయి. ఏం జరిగిందో ఏమో తెలియదు కానీ, హైదరాబాద్‌లో శనివారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. భర్త ఆమె మృతదేహాన్ని గుట్టుచప్పుడు కాకుండా అంబులెన్స్‌లో నెల్లూరుకు తరలించాడు. భార్య కుటుంబ సభ్యులకు ఉరేసుకుని చనిపోయిం దని, అంబులెన్స్ డ్రైవర్‌కు గుండెపోటుతో చనిపోయిందని చెప్పడంతో అతనిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే.. నెల్లూరు అయ్యప్పగుడి సమీపంలోని విక్రమ్‌నగర్‌కు చెందిన బత్తల కృష్ణయ్య, వెంకమ్మ దంపతుల కుమారుడు మహేష్ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నాడు. గతంలో వివాహం కాగా భార్యతో విభేదాల కారణంగా విడాకులు తీసుకున్నాడు. బుచ్చిరెడ్డిపాళెం, అనంతనారాయణపురానికి చెందిన వల్లెపు కల్లింగయ్య, గోవిందమ్మ దంపతుల కుమార్తె శాంతి(25)ని రెండో వివాహం చేసుకున్నాడు. శాంతి తల్లిదండ్రులు ఇద్దరు పక్షవాతంతో మంచానికి పరిమితమవడంతో ఆమె అన్న బీమరాజు చెల్లెలి వివాహం చేశాడు.

రోజూ నరకమే..

మహేష్ హైదరాబాద్ చింతల్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో కాపురం పెట్టాడు. కొద్ది రోజులకే భార్యను మానసికంగా హింసించడం మొదలుపెట్టాడు. కనీసం తిండి కూడా పెట్టకపోవడంతో అపార్ట్‌మెంట్ వాసులు ఆమెకు తిండి పెట్టేవారు. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెబితే ఇంట్లో నుంచి తరిమేస్తానని బెదిరించడంతో నాలుగు నెలల పాటు నరకయాతన అనుభవించిందని మృతురాలి కుటుంబసభ్యులు తెలిపారు.

గుట్టుచప్పుడు కాకుండా మృతదేహం తరలింపు

మహేష్ శనివారం శాంతి కుటుంబసభ్యులకు ఫోన్ చేసి, శాంతి ఇంట్లో ఉరేసుకుని చనిపోయిందని చెప్పాడు. దీంతో వారు హైదరాబాద్ వెళ్లేందుకు సిద్ధమవుతుండగానే తానే మృతదేహాన్ని తీసుకువస్తున్నట్లు తెలిపాడు. ఇదిలా ఉండగా అంబులెన్స్ డ్రైవర్‌కు గుండెపోటుతో చనిపోయిందని చెప్పి గుట్టుచప్పుడు కాకుం డా ఆదివారం అర్ధరాత్రి 2 గంటల సమ యంలో విక్రమ్‌నగర్‌లోని తన ఇంటికి భార్య మృతదేహాన్ని తీసుకువచ్చాడు. శాంతి మృతదేహంపై రక్తపు మరకలు ఉండడంతో కుటుంబ సభ్యులు, బంధువులకు అనుమానం కలిగింది. పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతుండగా అతడు అక్కడినుంచి జారుకున్నాడు. దీంతో కోపోద్రిక్తులైన శాంతి కుటుంబ సభ్యులు మహేష్ ఇంటిపై దాడి చేశారు. తమ బిడ్డను చంపి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నాడని ఐదో నగర పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు నమోదు చేశారు. కేసును హైదరాబాద్‌కు బదిలీ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆ బిడ్డ... ఆ దంపతులకు పుట్టిందే!

డీఎన్‌ఏ టెస్టుతో నిర్ధారణ

సాక్షి, సిటీబ్యూరో: పేట్లబురుజు ఆస్పత్రిలో ఇటీవల జన్మించిన సరోగసి శిశువు కేసు ఎట్టకేలకు ఓ కొలిక్కి వచ్చింది. సదరు పసికందు సరోగసీ ద్వారా జన్మించింది కాదని స్పష్టమైంది. ఆ బిడ్డ బాధితురాలు సుధారాణి అలియాస్ వెంకటమ్మ దంపతులకు జన్మించిన బిడ్డగా నిర్ధారణైంది. మహబూబ్‌నగర్‌కు చెందిన లక్ష్మణ్ భార్య వెంకటమ్మ గర్భం దాల్చింది. నొప్పులు రావడంతో ప్రసవం కోసం ఆమెను భర్త లక్ష్మణ్ పేట్లబురుజు ప్రసూతి ఆస్పత్రిలో చేర్పించారు. కేస్ షీట్‌లో పేరు నమోదు చేసే సమయంలో భర్త ఒక పేరు..భార్య మరో పేరు చెప్పడంతో అనుమానం వచ్చిన వైద్యులు ఆరా తీశారు. దీంతో తన కడుపులో ఉన్నది సరోగసీ బిడ్డ అని, కడుపులో పెరుగుతున్నది ఆడబిడ్డ అని తెలిసి సరోగసికి కారణమైన గుంటూరు దంపతులు ముఖం చాటేశారని తెలిపింది. దీంతో వైద్యులు జిల్లా వైద్యాధికారిణి పద్మజ సహా చార్మినార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో జిల్లా వైద్యాధికారులు రంగంలోకి దిగి బాధిత దంపతుల నుంచే కాకుండా గుంటూరు దంపతుల నుంచి నమూనాలు సేకరించి డీఎన్‌ఏ పరీక్షకు పంపారు. బిడ్డ బాధితురాలు వెంకటమ్మ దంపతుల జన్యువుతో పోలికలు ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. సరోగసీ కేసులో విచారణ కొనసాగుతోందని, సాక్ష్యాధారాలను పరిశీలించిన అనంతరం చట్టపరిధిలో తగిన చర్యలు తీసుకుంటామని చార్మినార్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.

రంగారెడ్డి | సోమవారం |
ఆగస్టు | 21 | 2017
సాక్షి

ఉత్సాహ తరన్‌గం..

భాగ్యనగరం పరుగుపెట్టింది. ఉత్సాహ తరన్‌గం ఉరకలేసింది. ఆనందం ఉప్పొంగింది. 'ఆరోగ్యమే మహాభాగ్యం' అనే నినాదంతో హైదరాబాద్ మార్మోగింది. వెరసి ఎయిర్‌టెల్ మారథాన్ 2017 విజయవంతమైంది. మూడు విభాగాల్లో సాగిన ఈ పరుగులో వేలాదిమంది ఔత్సాహికులు వయోబేధం లేకుండా పాల్గొన్నారు.

– సాక్షి, సిటీబ్యూరో, గచ్చిబౌలి, రాయదుర్గం

ఎయిర్‌టెల్ మారథాన్ సక్సెస్

16వేల మంది హాజరు


నెక్లెస్ రోడ్డులో జనతరన్‌గం





గచ్చిబౌలి స్టేడియంలో పరుగువీరుల ఉత్సాహం


నెక్లెస్ రోడ్డులో ఫుల్ మారథాన్‌ను ప్రారంభిస్తున్న నగర కొత్వాల్ మహేందర్ రెడ్డి




సీనియర్ సిటిజెన్




వందేమాతరం


రన్నర్స్‌తో సాక్షి ఐటీ ప్రెసిడెంట్ దివ్యారెడ్డి


నృత్యోత్సాహం


సేవాదళం


నేనుసైతం


హైటెక్స్‌లో..


విదేశీయులు


దిల్‌రాజు


కళారూపం

విజేతల మనోగతం...

హ్యాట్రిక్ సాధించా..



మాది మహారాష్ట్ర. ఫుల్ మారథాన్‌లో విజయం సాధించా. చాలా ఆనందంగా ఉంది. నాన్న విశ్రాంత ఫోర్త్ క్లాస్ ఉద్యోగి. 2015,16,17 సంవత్సరాల్లో ముంబై మారథాన్‌లో కూడా పాల్గొన్నా. హ్యాట్రిక్ విజయం సాధించా. పేద కుటుంబం నుంచి వచ్చి పరుగులో రాణిస్తున్నా. స్పాన్సర్ల సహకారం కావాలి. *– జ్యోతి గవాటే, ఫుల్ మారథాన్ విజేత (మహిళా విభాగం)*

మొదటి స్థానమే నా లక్ష్యం



మాది ఉత్తరప్రదేశ్. 2013లో తొలిసారి పాల్గొన్నా. మళ్లీ ఇప్పుడు పాల్గొన్నా. రెండో స్థానం సాధించా. చాలా ఆనందంగా ఉంది. ఓ వైపు చదువుకుంటూ మరోవైపు పరుగులో రాణిస్తున్నా. వచ్చే ఏడాది మారథాన్‌లో పాల్గొని తొలిస్థానం సాధిస్తా. ఇలాంటి మారథాన్‌లు ప్రతి నగరంలో నిర్వహించాలి. *– జ్యోతి సింగ్, ద్వితీయస్థానం, ఫుల్‌మారథాన్(మహిళా విభాగం)*

పరుగే నా 'ఆరాధన'



మాది అలహాబాద్. బీఏ చదువుతున్నా. చిన్నప్పటి నుంచి పరుగంటే చాలా ఇష్టం. మారథాన్‌లో తృతీయ స్థానం సాధించా. అప్పుడప్పుడూ ఇలాంటి ఈవెంట్స్‌కు హాజరవుతుంటా. పరుగుల రాణి పీటీఉషా అంటే ఇష్టం. ఎప్పటికైనా ఆమెలా పేరుతెచ్చుకోవాలన్నదే నా ధ్యేయం. *– ఆరాధనా పూల్‌చంద్, తృతీయస్థానం, ఫుల్‌మారథాన్ (మహిళా విభాగం)*

ఏడేళ్లు పట్టింది



నేను సైనికుడిని. ప్రస్తుతం గోల్కొండ సైనిక విభాగంలో పనిచేస్తున్నా. ఏడేళ్లుగా ప్రతి ఏడాది మారథాన్‌లో పాల్గొంటున్నా. ఈ ఏడాది హాఫ్ మారథాన్‌లో తొలిస్థానం సాధించా. ఆనందంగా ఉంది. *– సమ్రూ యాదవ్, విజేత, హాఫ్‌మారథాన్ (పురుషుల విభాగం)*

పరుగంటే ప్రాణం



నేను జవాన్‌ని. పరుగంటే నాకు ప్రాణం. సరదాలన్నిటినీ త్యాగం చేసి సమయాన్ని పరుగుకోసం కేటాయిస్తున్నా. హాఫ్‌మారథాన్‌లో రెండోస్థానం సాధించా. భవిష్యత్‌లో మరిన్ని పతకాలు సాధిస్తా. *– శంకర్‌లాల్ స్వామి, ద్వితీయ స్థానం, హాఫ్‌మారథాన్ (పురుషుల విభాగం)*

తొలి విజయం




మారథాన్‌లో తొలిసారిగా పాల్గొన్నా. హాఫ్‌మారథాన్‌లో మూడోస్థానం సాధించా. చాలా ఆనందంగా ఉంది. ఇదే నా తొలివిజయం. పరుగుపై దృష్టి సారిస్తా. *– టి.కె.అనూప్, తృతీయస్థానం, హాఫ్‌మారథాన్(పురుషుల విభాగం)*

లెక్కించండి.. రంగులు వేయండి


ఇక్కడ ఉన్న బొమ్మలో ఏఏ పండ్లు ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





పూరించండి

పిల్లలూ... కింద గుమ్మడికాయలకు వరుసలో అంకెలు వేసి ఉన్నాయి. ఖాళీ గుమ్మడి కాయలకు ఏ అంకె ఉండాలో గుర్తించి పూరించండి.



దారి కనుక్కోండి




నాన్నా చెప్పవా?

ఒక గుంపులోని జంతువులు ఎప్పటికీ ఆ గుంపులో ఉండవా?

భూమి మీద అనేక జంతువులు, పక్షులు ఎక్కడికక్కడ సమూహాలుగా జీవిస్తూ ఉండటం సర్వ సాధారణమైన విషయం. ఇలా గుంపులో ఒక భాగంగా జీవించడం వల్ల ఆయా జంతువులకు కొన్ని లాభాలతో పాటు నష్టాలూ ఉంటాయి. ముఖ్యంగా కరువు కాటకాలు, ఆహారం తగినంతగా దొరకకపోవడం వంటి ప్రతికూల పరిస్థితుల్లో గుంపులోని కొన్ని జంతువులు బాగా నష్టపోతాయి. ముఖ్యంగా మిగతా వాటి కన్నా బలహీనంగా ఉండే జంతువులు ఎక్కువ నష్టపోతాయి. ఏదేమైనా ఒక సమూహంలో పుట్టిన జంతువులు ఎప్పటికీ ఆ సమూహంలోనే ఉండటం అనేది జరగదు. కొన్ని జంతువులు తమకు తాముగా ఆ సముహం నుంచి విడిపోయి వేరుగా జీవించడమో, లేదా మిగతా జంతువులువాటిని వెళ్లగొట్టడమో జరుగుతుంది. ఉదాహరణకు ఒక సింహం గుంపులో పుట్టిన పిల్లలు పెరిగి పెద్దయ్యాక వాటిని మిగతా సింహాలు ఆ గుంపు నుంచి తరిమేస్తాయి. అలా తరిమేయబడ్డ సింహాలు కొంత కాలంపాటు ఒంటరిగానే జీవిస్తాయి. ఆ తరువాత ఏదైనా ఒక సింహాల గుంపులో భాగంగా మారేందుకు ప్రయత్నిస్తాయి. అయితే అదేమంత సులభమైన పని కాదు సుమా. అందుకై ఆ గుంపులోని మిక్కిలి బలమైన సింహంతో (సాధారణంగా నాయకుడితో)అవి పోట్లాడవలసి ఉంటుంది. అలా పోట్లాడిన ఆ సింహాన్ని ఓడించడం గాని, చంపడంగాని జరిగితే అప్పుడు దానికి ఆ గుంపులో స్థానం దక్కుతుంది. ఒకసారి స్థానమంటూ దక్కాక ఇక అది ఆ గుంపులో ఒక భాగమైపోతుంది.



కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



మీకు తెలుసా?

ఒక్కో మేఘం బరువు దాదాపు వంద ఏనుగుల బరువుకు సమానం



అమెరికాలో మనుషులకన్నా తుపాకులే ఎక్కువగా ఉన్నాయి



సముద్రతీరాల్లో ఏటా కాలుష్యం కారణంగా పదిలక్షల పక్షులు, పదికోట్ల క్షీరదాలు మరణిస్తున్నాయి



చనిపోయాక నరకలోకం ఉంటుందని ప్రపంచంలో దాదాపు 71 శాతం నమ్ముతున్నారు



రోజూ రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగేవారికి ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు తక్కువగా వస్తాయట!



హనోకో చేప దాదాపు 250 సంవత్సరాలు బతుకుతుంది




చదవడం రాయడం రానివారు ప్రపంచంలో దాదాపు 78 కోట్ల మంది ఉన్నారు




మోనాలిసాకు కను బొమ్మలు ఉండవు



కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.





సికింద్రాబాద్ 'గాంధీ'లో 17 పోస్టులకు 17 నింపారు.

ఆదిలాబాద్ నుంచి రొడ్డ దేవిదాస్:

తెలంగాణలోని నాలుగు ప్రభుత్వ బీఎస్సీ నర్సింగ్ కళాశాలలు నైరాశ్యంలో ఉన్నాయి. 2013లో ఆదిలాబాద్, జగిత్యాల, సికింద్రాబాద్, 2012లో వరంగల్ నర్సింగ్ కళాశాలలు ప్రారంభమయ్యాయి. కానీ ఇప్పటివరకు ఈ కళాశాలల్లో రెగ్యులర్ సిబ్బందిని నియమించలేదు. దీంతో సిబ్బంది కొరత వేధిస్తోంది. వరంగల్ కళాశాల ప్రిన్సిపల్ మినహా అన్ని కళాశాలల్లో ఇన్‌చార్జీలు, డిప్యుటేషన్‌లపైనే ఉన్నారు. దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడంలేదు. ఉన్న బోధన సిబ్బందిపైనే పనిభారం పెరిగిపోతోంది.

> తెలంగాణలోని అన్ని కళాశాలల్లో కలిపి 248 టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులకు గాను179 పోస్టులు ఖాళీగానే ఉన్నాయి.



నర్సింగ్‌పై నజరేది?

> ఆయా ఆస్పత్రుల్లో పనిచేస్తున్న సీనియర్ స్టాఫ్ నర్సులను డిప్యుటేషన్‌పై నర్సింగ్ కళాశాలలకు పంపించి బోధన చేయిస్తున్నారు.

నైరాశ్యంలో నర్సింగ్ కళాశాలలు
- నాలుగు జిల్లాల్లో భర్తీకాని పోస్టులు
- 248 పోస్టుల్లో 179 ఖాళీ.. 69 భర్తీ
- రెగ్యులర్ పోస్టుల్లేవు.. నిధులూ లేవు..
- విద్యార్థులకు అందని బోధన
- భవనాలులేక ఆస్పత్రి గదుల్లో వసతి

ఒక్క రూపాయీ రాలే..

నాలుగు జిల్లాల్లోని నర్సింగ్ కళాశాలలకు ఇప్పటివరకు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. దీంతో విద్యార్థులకు కావాల్సిన పరికరాలు, ఇతర సౌకర్యాలు కల్పించలేకపోతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అయినా పరిస్థితి మారుతుందనుకుంటే అదేతీరు కొనసాగుతోంది. గత, ప్రస్తుత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో నర్సింగ్ కళాశాల విద్యార్థినులకు నాణ్యమైన విద్యాబోధన అందడం లేదు. కళాశాల నిర్వహణకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినా ఇంతవరకు విడుదల చేయలేదు. ప్రతి కళాశాలకు సుమారు రూ.10 కోట్లు అవసరం ఉంటాయని అధికారులు పేర్కొంటున్నారు. ఎన్నిసార్లు ప్రతిపాదనలు పంపినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రావడం లేదు. కళాశాల మంజూరుతోనే నిధులు విడుదల చేయాల్సి ఉన్నా.. కేవలం నర్సింగ్ సీట్లు కేటాయించి విద్యార్థినులకు ప్రవేశాలు కల్పించారు.


ఒక్కపోస్టూ రెగ్యులర్ కాదు

నాలుగు జిల్లాలో వరంగల్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ మినహా మిగతా జిల్లాల్లో ఇప్పటి వరకు ఒక్క రెగ్యులర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు. రెగ్యులర్ ప్రిన్సిపల్ ఉంటేనే ప్రభుత్వం నుంచి నిధులు విడుదలవుతాయి. కానీ.. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల విద్యార్థినులకు బోధన కష్టాలు తప్పడం లేదు. ప్రస్తుతం ఆయా ఆస్పత్రుల్లో పనిచేస్తున్న సీనియర్ స్టాఫ్ నర్సులను డిప్యుటేషన్‌పై నర్సింగ్ కళాశాలలకు పంపించి బోధన చేయిస్తున్నారు. బోధన సమయంలో విద్యార్థినులకు అవసరమైన పరికరాలు, న్యూట్రిషన్, ప్రాక్టికల్ మెటీరియల్, లైబ్రరీ, ల్యాబ్‌లు, ఎంసీహెచ్ వంటి సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నా.. ఆ దిశగా ఆలోచన చేయడం లేదు.

రోగుల వార్డుల్లో వసతి



నాలుగు జిల్లాల్లో 850 మంది విద్యార్థినులు చదువుతున్నారు. ఆదిలాబాద్ నర్సింగ్ కళాశాల విద్యార్థినుల పరిస్థితి దారుణంగా ఉంది. కళాశాలలో ప్రస్తుతం నాలుగు బ్యాచ్‌లలో 160 మంది విద్యార్థినులు చదువుతున్నారు. ఏపీలోని శ్రీకాకుళం, కాకినాడ, కర్నూల్, విజయవాడ, తెలంగాణలోని వరంగల్, కరీంనగర్, ఖమ్మం, జిల్లాలకు చెందిన విద్యార్థులు ఇక్కడ ఉన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వీరికి కనీస సౌకర్యాలు కరువయ్యాయి. నర్సింగ్ కళాశాలకు ఇప్పటివరకు సొంత భవనం, వసతి గృహం లేవు. దీంతో రిమ్స్ ఆస్పత్రిలోని మూడో అంతస్తులో కళాశాల, రోగుల వార్డులను వసతికి ఉపయోగిస్తున్నారు. భోజనం సైతం మెడికల్ కళాశాల మెనూ నుంచే ఇస్తున్నారు. దీని కోసం రూ. రెండు వేలు తీసుకుంటున్నారు. జగిత్యాలలో కళాశాల భవన నిర్మాణం ఇంకా కొనసాగుతోంది. ప్రస్తుతం ఇక్కడ ఏరియా ఆస్పత్రిలో కళాశాల నడుస్తోంది.



ఈ పీడీఎస్‌లో వెనకంజలో ఉన్న జిల్లాలు.. | ముందంజలో ఉన్నవి

నల్లగొండ నుంచి బొల్లం శ్రీనివాస్:

ప్రజాపంపిణీ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం ఈ పాస్ విధానం అమల్లోకి తెస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో అమలు చేస్తున్న ఈ–పాస్ (ఎలక్ట్రానిక్ పోర్టల్ అస్సెస్ సర్వీసెస్) విధానం ఫలితాలను ఇస్తుండడంతో దీన్ని దశలవారీగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే చర్యలకు పూనుకుంది. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఆహారభద్రత పథకం కింద లబ్ధిపొందుతున్న కార్డుదారుల వివరాలు, ఫోన్ నంబర్లను రెవెన్యూ యంత్రాంగం సేకరిస్తోంది. వీటినన్నింటినీ ఈ పీడీఎస్ పోర్టల్‌లో నమోదు చేస్తున్నారు. జూలై 1 నుంచి రెవెన్యూ యంత్రాంగం ఈ కసరత్తు చేపట్టింది.

31 జిల్లాల్లో ఆహార భద్రత కార్డులు
85,42,213

> రాష్ట్రంలో తొలిసారిగా ఆహార భద్రత కార్డుల్లో మతాల వారీగా గణన చేశారు. ఈ పాస్ విధానానికి మతాలతో సంబంధం లేకున్నా ప్రభుత్వం ఈ వివరాలు సేకరించింది.

మతాలవారీగా కార్డుదారులు

తొలిసారిగా మతాలవారీగా ఆహార భద్రత కింద లబ్ధి పొందుతున్న కార్డుదారులను గణన చేశారు. మొత్తం 85.42 లక్షల కార్డుల్లో హిందువులవి 37,75,808, ముస్లింలు 5,21,933, క్రిస్టియన్లు 1,39,533, సిక్కులు 1,398, బుద్దిస్టులు 514, జైనులు 572, ఇతర మైనార్టీలు 2,331, ఇతరులవి 3,248 కార్డులు ఉన్నాయి. ప్రభుత్వం ప్రచార కార్యక్రమానికి ఉపయోగించుకునేందుకు ప్రజాపంపిణీ కింద వీరి లెక్కలు తీసి పెట్టింది. అన్ని మతాలకు ఆహార భద్రత కల్పిస్తున్నామని చెప్పుకోవడానికి మతాలవారీగా కార్డులదారుల సంఖ్య వివరాలు తీసుకుంది.



ఇక పక్కా లెక్క!

రేషన్ సరుకులు పక్కదారి పట్టకుండా ఇలా కట్టడి చేస్తారు..

- నిరుపేదలకు దక్కాల్సిన రేషన్ బియ్యం జిల్లాలు, రాష్ట్రాల సరిహద్దులు దాటి పక్కదారి పడుతోంది.
- దీనికి చెక్ పెట్టేందుకే ప్రభుత్వం ఈ – పాస్ విధానాన్ని పక్కాగా అమలు చేస్తోంది.
- ముందుగా ఈ పాస్ విధానంపై డీలర్లు, తహసీల్దార్లు, సివిల్ సప్లయిస్, టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు.
- ఈ పాస్ మిషన్లు దశలవారీగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల రేషన్ దుకాణాలకు రానున్నాయి.
- ఈ విధానంతో ప్రజాపంపిణీ వ్యవస్థలో చోటుచేసుకుంటున్న అక్రమాలకు అడ్డుకట్ట వేసినట్లవుతుంది.
- లబ్ధిదారులు దుకాణాలకు వచ్చినప్పుడు వేలిముద్రలు తీసుకుని సరుకులు పంపిణీ చేస్తారు.
- కార్డుపైన ఉన్న కుటుంబ సభ్యుల్లో ఎవరైనా వేలిముద్ర వేసి సరుకులు పొందవచ్చు.
- రేషన్ దుకాణానికి సరుకులు వచ్చిన సమాచారం, కార్డుదారులు డీలర్ నుంచి సరుకులు తీసుకున్న సమాచారం వెంటనే కార్డుదారుల ఫోన్ నెంబర్‌కు వెళ్తుంది.
- డీలర్ వద్ద ఎం–రిజిష్టర్ అనేది ఇక ఉండదు. ఈ పాస్‌లోనే అన్ని వివరాలు నిక్షిప్తమై ఉంటాయి.
- దీంతో పాటే పోర్టబులిటీ విధానాన్ని కూడా ప్రవేశపెట్టనున్నారు.
- కార్డుదారులు రేషన్ సరుకులు తమకు కేటాయించిన దుకాణాల్లోనే కాకుండా అందుబాటులో ఉన్న ఏ దుకాణం నుంచి అయినా పొందవచ్చు.

31 జిల్లాల్లో 85,42,213 ఆహార భద్రత కార్డులున్నాయి.. 3,12,14,828 మంది లబ్ధిపొందుతున్నారు. మొత్తం కార్డుల్లో ఇప్పటివరకు 44,45,337 కార్డులు ఈ పీడీఎస్ పోర్టల్‌లో నమోదయ్యాయి. మిగతా 40,96,876 కార్డుదారుల వివరాల అప్‌డేట్ చేయలేదు.



మన చేవెళ్ల
సాక్షి రంగారెడ్డి
సోమవారం । ఆగస్టు । 21 । 2017

రాజీవ్ సేవలు మరువలేనివి

73వ జయంతి వేడుకల్లో వక్తలు

చేవెళ్ల: దేశానికి రాజీవ్‌గాంధీ చేసిన సేవలు మరువలేనివని డీసీసీ మాజీ అధ్యక్షుడు పి. వెంకటస్వామి, పీఏసీఎస్ ఆలూరు చైర్మన్ పి. కృష్ణారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రాజీవ్‌గాంధీ 73వ జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎం.వెంకటేశంగుప్త, సర్పంచ్ వీరేందర్‌రెడ్డి, నాయకులు మాదవ్‌గౌడ్, బాలయ్య, నారాయణ, మాదవ్‌రెడ్డి, మల్లేశ్ ఉన్నారు.

మన నివాళి..

మొయినాబాద్ రూరల్: మండలంలోని హిమాయత్ నగర్ చౌరస్తాలో ఆయన విగ్రహం వద్దకాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కంజర్ల భాస్కర్, మండల పార్టీ అధ్యక్షుడు కొత్త నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కృష్ణా రెడ్డి, ఎంపీటీసీలు గణేష్, యాదయ్య ఉన్నారు.

అజీజ్ నగర్‌లో..

అజీజ్ నగర్ గ్రామంలో ఎంపీటీసీ కొత్త మానిక్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొత్త నర్సింహారెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చెంగల్ వెంకట్ రెడ్డి, వెంకటేశ్, నాయకులు పాల్గొన్నారు.

ఆదర్శంగా తీసుకోవాలి...

శంకర్‌పల్లి: రాజీవ్‌గాంధీని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని మండల అరుణోదయ యువజన సంఘం అధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రవీందర్, వైస్ ఎంపీపీ శశిధర్‌రెడ్డి కోరారు. ఆదివారం రాజీవ్‌గాంధీ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పాండురంగారెడ్డి, భూషన్, విఠలయ్య, బాలకృష్ణ, గౌస్‌పాష తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల: జయంతి వేడుకలను నిర్వహిస్తున్న నాయకులు



మొయినాబాద్: హిమాయత్ నగర్ చౌరస్తాలో..



శంకర్‌పల్లి: నివాళులర్పిస్తున్న అరుణోదయ యువజన నాయకులు

బీజేపీ దళిత మోర్చా మండల అధ్యక్షుడిగా దేవయ్య



నియామకపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

శంకర్‌పల్లి: శంకర్‌పల్లి మండల బీజేపీ దళిత మోర్చా అధ్యక్షుడిగా ఎల్వర్తి గ్రామానికి చెందిన దేవయ్య ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఎల్వర్తి ఎంపీటీసీ రాములుగౌడ్, మండల బీజేపీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, మండల బీజేపీ ఉపాధ్యక్షుడు రాజేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి చేవెళ్ల జైరాంరెడ్డి సమక్షంలో ఎన్నుకొని నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. వచ్చే ఎన్నికల నాటికి గ్రామాల్లో పార్టీని మరింత పటిష్టం చేసి అన్ని స్థానాల్లో పోటీ చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో కాంగ్రెస్ నాయకుడు మృతి



పార్థీవదేహంపై పూలమాల వేస్తున్న బురాన్ ప్రభాకర్

చేవెళ్ల: మండలంలోని ఆలూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పూలపల్లి నర్సయ్య(80) అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందారు. ఆయన మృతికి కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతాపం ప్రకటించారు. ఆదివారం ఆలూరు గ్రామంలో జరిగిన ఆయన అంత్యక్రియల్లో డీసీసీ మాజీ అధ్యక్షుడు పి.వెంకటస్వామి, దళితరత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్, డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ పి. కృష్ణారెడ్డి, సర్పంచ్ అనంతరాములు, ఎంపీటీసీలు శ్రీశైలం, విజయలక్ష్మీవెంకటేశ్, అంతారం సర్పంచ్ వీరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు బుచ్చయ్య, వెంకటయ్య, కాంగ్రెస్‌పార్టీ నాయకులు ప్రకాశ్‌గౌడ్, నర్సింలు, ఎంపీఎఫ్ ప్రతినిధులు, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

చేవెళ్ల: ప్రభుత్వం మైనార్టీలకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జామా మజీద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, చిల్లా మౌలాలీ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ షఫీ అన్నారు. చేవెళ్లలోని జామా మజీద్‌లో ఆదివారం జామా మజీద్, చిల్లా మౌలాలి కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో సమావేశమయ్యారు. 25వ తేదీన ముస్లీం యూత్ అసోసియేషన్, ఈద్గా అభివృద్ధి కమిటీలను ఎన్నుకోనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు రాజ్‌మహమ్మద్, అబ్దుల్ బాసిత్, జహంగీర్, చాన్‌పాష, నసీర్ పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ముస్లింలు

ఘనంగా అయ్యప్ప పడిపూజ

శంకర్‌పల్లి: శంకర్‌పల్లి మండల కేంద్రంలో శనివారం రాత్రి సాతచిన్న ఆత్మలింగం ఇంట్లో అయ్యప్ప పడి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శంకర్‌పల్లి మండల అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన పూజ కార్యక్రమానికి అయ్యప్పభక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గురుస్వాములు భజనలతో మార్మోగించారు. కార్యక్రమంలో దండుమోహన్, గుండాశేఖర్, విష్ణువర్ధన్‌రెడ్డి, విశ్వేశ్వర్, సాతప్రవీణ్, రవీందర్, జనార్దన్‌రెడ్డి, విఠోభ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బుడగ జంగాల సంక్షేమానికి కృషిచేయాలి



సమావేశమైన బుడగ జంగాల నాయకులు

శంకర్‌పల్లి: బేడబుడగ జంగాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని శంకర్‌పల్లి మండల బుడగ జంగాల అధ్యక్షుడు చిత్తారి యాదయ్య అన్నారు. స్థానిక అతిథిగృహంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కడమంచి ముకుందం, వెంకటయ్య, తూర్పాటి ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి దశరథ, సహయకార్యదర్శి రాధక్రిష్ణ, అల్లం సిద్దయ్య, రాజు, కోశాధికారి శ్రీనివాస్, సహయకార్యదర్శి బాజయాదయ్య, సభ్యులు రాజు, చంద్రయ్య, యాదయ్య, అల్లంయాదయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

జగన్‌మోహన్ రెడ్డి
అంశం: వ్యవసాయ రుణాలు
పీఏసీఎస్ చైర్మన్



ప్రశ్న: మొయినాబాద్ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఎంత మంది సభ్యులు ఉన్నారు?

జవాబు: 3100 మంది సభ్యులు ఉన్నారు.

ప్రశ్న: సభ్యత్వం తీసుకోవాలంటే అర్హత ఏమిటి?

జవాబు: పాస్ బుక్, ఆధార్ జిరాక్స్‌లతో రెండు పాస్ ఫోటో లు సమర్పించి రూ.350 చెల్లించాలి.

ప్రశ్న: ప్రభుత్వం ద్వారా ఎలాంటి రుణాలు ఇచ్చారు?

జవాబు: 2016–17 సంవత్సారానికి లాంగ్ టర్మ్ రుణాలు రూ.4 కోట్లు ఇవ్వడం జరిగింది. ఇందులో రైతులు రుణాలు తీసుకొని సక్రమంగా చెల్లిస్తున్నారు.

ప్రశ్న: రైతులకు ఎలాంటి సబ్సిడీ ఇస్తున్నారు..?

జవాబు: ఎరువులు, విత్తనాలు సబ్సిడీ ద్వారా అందిస్తున్నాం.

ప్రశ్న: గతంలో ఎన్ని సొసైటీ సంఘాలు ఉండేవి..?

జవాబు: సురంగల్, కనకమామిడి, చిన్నమంగారం, అజీజ్ నగర్ ఉండేవి. ప్రభుత్వం ఈ నాలుగింటిని కలిపి ఒకే సంఘాన్ని సురంగల్ సహకార సంఘంగా మొయినాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేశారు.

ప్రశ్న: సురంగల్ సహకార సంఘంలో ఎంత మంది డైరెక్టర్లు ఉన్నారు?

జవాబు: సురంగల్ సహకర సంఘంలో 12 మంది డైరెక్టర్లు, ఒక కో–ఆప్షన్ సభ్యులు ఉన్నారు. 12 మంది డైరెక్టర్‌లలో ఒకరిని చైర్మన్‌గా ఎన్నుకుంటారు.

- మొయినాబాద్ రూరల్:

పగలే విద్యుత్ వెలుగులు



బొబ్బిలిగామ: వెలుగుతున్న వీధిదీపాలు

షాబాద్: మండలంలోని బొబ్బిలిగామ, రేగడిదోస్వాడ, మన్‌మర్రి, బోడంపహాడ్, సర్దార్‌నగర్ తదితర గ్రామాల్లో వీధిదీపాలు ఏర్పాటు చేశారు. వాటికి ఆన్‌ఆఫ్ సిస్టం లేక రాత్రింబవళ్లు వీధిదీపాలు వెలుగుతూనే ఉన్నాయి. అధికారులు ఎందుకు వీధిదీపాలకు ప్రత్యేక లైన్ ఏర్పాటు చేయడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి వీధిదీపాలకు ఆన్‌ఆఫ్ సిస్టం ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు, రైతులు కోరుతున్నారు.



రేగడిదోస్వాడలో..



సర్దార్‌నగర్‌లో..

గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?



డాక్టర్ డి. సమ్మయ్య
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
బయాలజీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. అధిక సంఖ్యలో ఉన్న సకశేరుకాలు ఏవి?
1) చేపలు 2) ఉభయచరాలు
3) సరీసృపాలు 4) క్షీరదాలు

2. కింది వాటిలో ఉష్ణరక్త జీవులు ఏవి?
1) ఎగిరే బల్లి, పక్షి 2) పక్షి, గోదురుకప్ప
3) గోదురుకప్ప, కుందేలు
4) కుందేలు, పావురం

3. భూమిపై నివసించిన తొలి జీవులుగా వేటిని పరిగణిస్తారు?
1) తొండలు 2) సర్పాలు
3) కప్పలు 4) డిప్నాయ్

4. కాలేయం.. ఆహారాన్ని ఏ రూపంలో నిల్వ చేస్తుంది?
1) గ్లూకోజ్ 2) గ్లైకోజన్
3) ఆల్బుమిన్ 4) ఎ.టి.పి.

5. మానవుడిలో ఆహారం శ్వాసనాళంలోకి ప్రవేశించకుండా నిరోధించేది ఏది?
1) స్వరపేటిక 2) గ్రసని
3) కంఠబిలం 4) ఉపజిహ్వ

6. జీర్ణక్రియ, శోషణం జరిపే ఆహారనాళ భాగం ఏది?
1) జీర్ణాశయం 2) పేగు
3) పురీషనాళం 4) ఆస్య కుహరం

7. చిన్న పిల్లల్లో జీరాప్తాల్మియా, పెద్దవారిలో నిక్టోలోపియా(రేచీకటి) ఏ విటమిన్ లోపం వల్ల కలుగుతాయి?
1) డి 2) ఎ 3) ఇ 4) కె

8. వివిధ కర్బన పదార్థాల్లో అత్యంత ఎక్కువ శక్తినిచ్చేవి ఏవి?
1) ప్రొటీన్లు 2) పిండి పదార్థాలు
3) విటమిన్లు 4) లిపిడ్లు

9. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ప్లీహంను రక్తం నిల్వ చేసే రిజర్వాయర్‌గా పేర్కొంటారు
బి) ఇది ఆర్.బి.సి., డబ్ల్యు.బి.సి.లను ఉత్పత్తి చేస్తుంది
సి) వృద్ధ, మృత ఆర్.బి.సి.లను నాశనం చేయడం వల్ల ప్లీహంను 'ఎర్రరక్త కణాల గ్రేవ్‌యార్డ్' అని పిలుస్తారు
1) ఎ, బి సరైనవి 2) ఎ, సి సరైనవి
3) సి మాత్రమే సరైంది
4) ఎ, బి, సిలు సరైనవే

10. గుండె పోషణకు, గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమని ఏది?
1) పుపుస ధమని 2) కరోనరీ ధమని
3) వృక్క ధమని 4) మహా ధమని

11. కంట్లోకి కాంతి ప్రవేశించకుండా నియంత్రించేది?
1) ప్యూపిల్ 2) బ్లైండ్‌స్పాట్
3) ఐరిస్ 4) దృఢస్తరం

12. అడ్రినలిన్ హార్మోన్ దేన్ని పెంచుతుంది?
1) హృదయ స్పందన 2) రక్తపీడనం
3) 1, 2 4) ఏదీ కాదు

13. స్త్రీ బీజ కోశ హార్మోన్లు ఏ రకానికి చెందినవి?
1) ప్రొటీన్లు 2) స్టిరాయిడ్లు
3) పాలీశాఖరైడ్లు 4) లిపిడ్లు

14. కింది వాటిలో పరస్పర వ్యతిరేక ధర్మాన్ని కలిగి ఉన్న హార్మోన్లు ఏవి?
1) ఇంటర్ మిడిన్, ఇన్సులిన్
2) ఇన్సులిన్, గ్లూకగాన్
3) గ్లూకగాన్, ఎడ్రినలిన్
4) ఎడ్రినలిన్, ఇంటర్‌మిడిన్

15. మూత్రంలో యూరియాను విసర్జించే జంతువు ఏది?
1) స్పిర్నా 2) అంబ్లిస్టోమా
3) కంగారు 4) డ్రాకో

16. నాగుపామును దేని ఆధారంగా గుర్తిస్తారు?
1) నలుపు రంగు 2) పడగ
3) రాళ్లల్లో నివసించడం వల్ల
4) పడగ, మూడో అదిఓష్ట పొలుసు

17. బాతు ముక్కు(డక్ బిల్డ్) ప్లాటిపస్ అనేది..?
1) విలుప్త సరీసృపం 2) పక్షి
3) మంచినీటి చేప 4) క్షీరదం

18. స్వేద గ్రంథులు లేని క్షీరదం ఏది?
1) కోతి 2) ఆవు
3) తిమింగలం 4) పంది

19. ముంజేతిని కదిపే కండరాలు ఏవి?
1) నునుపు కండరాలు
2) రేఖిత కండరాలు
3) హృదయ కండరాలు 4) ఏదీకాదు

20. జతపరచండి.
a) కుంతకాలు i) 4
b) రదనికలు ii) 8
c) అగ్ర చర్వణకాలు iii) 8
d) చర్వణకాలు iv) 10
v) 12

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	i	ii	iii	iv
3)	i	iii	v	iv
4)	iv	v	iii	ii

21. జతపరచండి.
a) పుర్రె ఎముకలు i) 18
b) కపాల ఎముకలు ii) 22
c) పక్కటెముకలు iii) 24
d) రెండు కాళ్ల ఎముకలు iv) 30
v) 60

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	ii	i	v	i
3)	i	ii	iii	iv
4)	iii	ii	iv	v

22. రెండు ఎముకలను, ఎముకను కండరాలతో కలిపి ఉంచే నిర్మాణాలు వరుసగా..?
1) లిగమెంట్, టెండాన్స్
2) టెండాన్స్, లిగమెంట్
3) కీలు, సహనోవియల్ ద్రవం
4) శోషరసం, నరాలు

23. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) కార్నివోర్స్ – మాంసాహారులు
బి) శాంగ్వివోర్స్ – రక్తాన్ని పీల్చేవి
సి) సూడో రూమినేట్ – కుల్లుతున్న సేంద్రియ పదార్థాలను గ్రహించేది
1) ఎ, బి
2) ఎ, సి 3) సి మాత్రమే
4) ఎ, బి, సి

24. డెంగీ వ్యాధికి గురైన వారి రక్తంలో ఏ రక్తకణాల సంఖ్య తగ్గుతుంది?
1) ఆర్.బి.సి. 2) డబ్ల్యు.బి.సి
3) ప్లేట్‌లెట్స్ 4) పైవన్నీ

25. జతపరచండి.

తెల్ల రక్తకణాలు	ఇతర పేర్లు
a) ఇసినోఫిల్స్	i) వ్యాధినిరోధక శక్తి
b) బేసోఫిల్స్	ii) యాంటీ అలర్జీ సెల్స్
c) న్యూట్రోఫిల్స్	iii) మైక్రో పోలీసుమెన్
d) లింఫోసైట్స్	iv) గాయాలను మాన్పడం
	v) బ్లడ్ కేన్సర్‌కు కారణం

1) a-ii, b-iv, c-iii, d-i
2) a-i, b-ii, c-iii, d-v
3) a-iii, b-ii, c-i, d-iv
4) a-v, b-iv, c-iii, d-ii

26. విసర్జించిన మూత్రం వెంటనే ఎలాంటి వాసన రాదు. కానీ కొంత సమయం తర్వాత వాసన రావడానికి కారణం?
1) మూత్రంలోని యూరియా.. యూరికామ్లంగా మారడం
2) మూత్రంలోని యూరియా.. బాక్టీరియా వల్ల అమ్మోనియా మారడం
3) బాక్టీరియా వల్ల యూరియా.. యూరికామ్లంగా మారడం
4) యూరికామ్లం.. యూరియాగా మారడం

27. జతపరచండి.

శరీర భాగాలు	అధ్యయనం
A) హృదయం	i) ప్రినాలజీ
B) మెదడు	ii) నెఫ్రాలజీ
C) కాలేయం	iii) హెపటాలజీ
D) ఊపిరితిత్తులు	iv) పల్మనాలజీ
	v) కార్డియాలజీ

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	v	i	iii	iv
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

28. బొద్దింక ఆర్థ్రోపోడా వర్గానికి చెందుతుందని తెలియజేసేవి?
1) స్పర్శశృంగాలు 2) రెక్కలు
3) వివృత రక్తప్రసరణ వ్యవస్థ
4) అతుకుల కాళ్లు

29. కింది వాటిలో రక్తాన్ని పీల్చే రెక్కలు లేని బాహ్య పరాన్న జీవి అయిన కీటకం ఏది?
1) పెడిక్యులస్ 2) దోమ
3) టిక్ 4) మైట్స్

30. కింది వాటిలో మానవుడికి మేలు చేసే కీటకాలు ఏవి?
1) తేనెటీగ, మిడత, లక్క కీటకం
2) పట్టు పురుగు, తేనెటీగ, తూనీగ, మిడత
3) లక్క కీటకం, పట్టుపురుగు, తేనెటీగ
4) రైస్ వీవిల్, పట్టుపురుగు, తేనెటీగ

31. ముత్యపు చిప్ప శాస్త్రీయ నామం ఏది?
1) సింక్టాడ 2) నియోఫిలైన
3) నాటిలస్ 4) జాంకస్

32. కింది వాటిలో పరాన్న జీవులు లేని వర్గం?
1) పోరిఫెరా 2) మలస్కా
3) అనిలెడా 4) ఇకైనోడర్మేటా

33. ముఖబాహ్య జీర్ణక్రియ కలిగిన జీవి ఏది?
1) సముద్ర నక్షత్రం 2) బొద్దింక
3) జలగ 4) పైలా

34. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) ఏనుగు గర్భావధి కాలం – 600 రోజులు
బి) మానవుడి గర్భావధి కాలం – 280 రోజులు
సి) అపోజం గర్భావధి కాలం – 21 రోజులు
1) ఎ, బి 2) ఎ, సి
3) సి మాత్రమే 4) ఎ, బి, సి

35. ఆహార గొలుసులోని వివిధ పోషక స్థాయిలకు సంబంధించి కింది వాటిలో సరైన వరసక్రమం ఏది?
1) ఉత్పత్తి దారులు– ద్వితీయ వినియోగ దారులు – విచ్ఛిన్నకారులు – ప్రాథమిక వినియోగదారులు
2) ఉత్పత్తి దారులు–ప్రాథమిక వినియోగ దారులు – ద్వితీయ వినియోగదారులు – తృతీయ వినియోగదారులు
3) ప్రాథమిక వినియోగదారులు – ఉత్పత్తి దారులు – విచ్ఛిన్నకారులు
4) విచ్ఛిన్నకారులు – ద్వితీయ వినియోగ దారులు – ప్రాథమిక వినియోగదారులు

36. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ఆల్బుమిన్, గ్లోబ్యులిన్‌లు ప్లాస్మాలో ఉండే ప్రొటీన్లు
బి) ఆప్సిన్యూరిన్ కంటిలో ఉండే ప్రొటీన్
సి) కెసిన్ పాలలో ఉండే ప్రొటీన్
1) ఎ, బి 2) ఎ, సి
3) ఎ, బి, సి 4) బి మాత్రమే

37. క్షీర గ్రంథులు ఏ గ్రంథులకు రూపాంతరాలు?
1) స్వేద గ్రంథులు
2) సెబేషియస్ గ్రంథులు
3) వాసన గ్రంథులు 4) ఏదీకాదు

38. మైటాసిస్ దేనిలో జరుగుతుంది?
1) పరాగ రేణువులు 2) శాఖీయ కణాలు
3) పిండం 4) అండం

39. కణజాల వర్ధనంలో అర్ధఘన యానకాన్ని తయారు చేయడానికి కావలసిన పదార్థం?
1) అగార్ – అగార్ 2) జిగురు
3) రెసిన్ 4) పిండి పదార్థం

40. మొక్కల్లో కేంద్రక రహిత సజీవ కణం ఏది?
1) దారునాళం
2) చాలనీ నాళ మూలకాలు
3) దృఢ కణాలు 4) దవ్వరేఖ

41. వర్గీకరణకు మూల ప్రమాణం ఏది?
1) ప్రజాతి 2) జాతి
3) కుటుంబం 4) రాజ్యం

42. ఆహారంగా తీసుకునే 'క్యాబేజీ' ఒక:
1) ఫలం 2) పుష్ప విన్యాసం
3) మొగ్గ 4) పుష్పం

43. కింది వాటిలో సరికానిది?
1) జనుము, కంది, వేరుశెనగ, చిక్కుడు.. పాబేసి కుటుంబానికి చెందినవి
2) క్యాబేజీ, కాలీఫ్లవర్, ముల్లంగి, ఆవాలు.. బ్రాసికేసి కుటుంబానికి చెందినవి
3) వంగ, టమాట, బంగాళదుంప, మిరప.. కుకుర్బిటేసి కుటుంబానికి చెందినవి
4) ఉల్లి, వెల్లుల్లి, కలబంద.. లిల్లియేసి కుటుంబానికి చెందినవి

44. మామిడి పండులో తినగలిగే భాగం ఏది?
1) మధ్య ఫలకవచం
2) అంతర ఫలకవచం
3) బాహ్య ఫలకవచం 4) విత్తనం

45. జీవానికి భౌతిక ఆధారం ఏది?
1) సైటోప్లాజమ్ 2) జీవ పదార్థం
3) కేంద్రక రసం 4) కణరసం

